అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..




6

త్వరలో స్వదేశానికి మరికొంతమంది అక్రమ వలసదారులు


WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్

Cell:9701249103



సంపుటి - 2 సంచిక -24 శనివారం 22 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts


## రాజకీయ లబ్ధికోసమే హిందీ వివాదం

- హిందీ ఏ భాషకూ వ్యతిరేకం కాదు
- తమిళంలో మెడికల్ , ఇంజనీరింగ్ విద్య మా లక్ష్యం
- ఉగ్రవాద నిర్మూలనలో రాజీపడే ప్రసక్తి లేదు
- రాజ్యసభలో హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిలీమార్చి21(జర్నలిస్ట్ వార్త): రాజకీయంగా లబ్ధి పొందేందుకు, అవినీతిని దాచి పెట్టేందుకే కొన్ని పార్టీలు భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా దుయ్యబట్టారు మిగతాది 2లో...

## ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఖర్చు రూ. 258కోట్లు

**రాజ్యసభలో ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చుపై మ్రల్లికార్జున ఖర్గే ప్రశ్న**

**బదులిచ్చిన విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా**

**2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలు**

**రూ. 258కోట్లు ఖర్చయినట్లు వెల్లడి**



న్యూఢిల్లీ,మార్చి21(జర్నలిస్ట్ వార్త): ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల ఖర్చును కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చును తెలపాలని కోరగా విదేశాంగ శాఖ బదులిచ్చింది. గత మూడు సంవత్సరాలుగా ప్రధానమంత్రి విదేశీ పర్యటనల ఏర్పాట్లపై భారత రాయబార కార్యాలయాలు చేసిన మొత్తం ఖర్చును, హెూటల్ ఏర్పాట్లు, కమ్యూనిటీ రిసెప్షన్లు, రవాణా, ఇతర ఖర్చుల వివరాలను ఆయన అడిగారు.మిగతాది 2లో...

# పదేళ్ల కాలంలో ఆర్థిక అరాచకం

**బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రూ.16.70 లక్షల కోట్లు ఖర్చు చేసింది కానీ: భట్టివిక్రమార్క**

**లక్షల కోట్లు ఖర్చు చేసి బీఆర్ఎస్ ఏం నిర్మించిందని ప్రశ్న**

**ఆర్థిక క్రమశిక్షణ లేకుండా అప్పులు తెచ్చిందని ఆరోపణ**

**లక్ష కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం కూలిపోయిందన్న ఉప ముఖ్యమంత్రి**





## బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప ఏమీ లేదు

**జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్**

**మా హయాంలో అప్పు రూ.4.22 లక్షల కోట్లే**

**బడ్జెట్‌పై చర్చలో బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు**

2లో.

## మరిన్ని సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి

**నాబార్డు చైర్మన్‌కు సిఎం రేవంత్‌రెడ్డిప్రతిపాదన**

**మహిళా గ్రూపులకు ప్రత్యేక**

**పథకాలు రూపొందించాలని విజ్ఞప్తి**

హైదరాబాద్ మార్చి21(జర్నలిస్ట్ వార్త): కో- ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, మరిన్ని కో- ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డ్ చైర్మన్‌కు సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



## వడగండ్లు... కడగండ్లు



**ఉత్తర తెలంగాణలో వడగండ్ల వాన**

**బీభత్సం మామిడి తోటల్లో రాలినపూత్త**

**నేలకొరిగిన వరిచేలు**

**అప్రమత్తంగా ఉండాలి : సిఎం రేవంత్ ఆదేశం**

**అవసరమైన సహాయక చర్యలుఅందించాలి : ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి**

2లో.

## ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో నోట్ల కట్టలు

**విచారణకు సుప్రీం అవకాశం**

**ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో అగ్నిప్రమాదం**

**అగ్నిమాపక సిబ్బందికి కనిపించిన నోట్ల కట్టలు**

**అలహాబాద్ హైకోర్టుకు న్యాయమూర్తి వర్మ బదిలీ**

**కొలీజియం సీరియస్ చర్యలకు సిఫార్సు**

న్యూఢిల్లీ,మార్చి21(జర్నలిస్ట్ వార్త): ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదం తర్వాత భారీ మొత్తంలో నగదు లభ్యం కావడం కలకలం రేపింది. దీంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను వేరే హైకోర్టుకు బదిలీ చేయాలని నిర్ణయించింది.మిగతాది 2లో...



## డీలిమిటేషన్ ప్రతిపాదన వల్ల ప్రాంతీయ విభేదాలు తలెత్తుతాయి :కెటిఆర్



2లో.

## ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

**చారిత్రక నిర్ణయమని మందకృష్ణ అభినందన**



6లో.

# నేడు దక్షిణాది సమరభేరి

**నియోజకవర్గాల పునర్విభజనపై అఖిలపక్షం**

**స్టాలిన్ నేతృత్వంలో సాగనున్న సమావేశం**

**వ్యూహాలు ఖరారు చేయనున్నదక్షిణాది నేతలు**

**హాజరుకానున్న తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

చెన్నై: లోకసభ నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించి కేంద్రంలోని బిజేపీ, పలు రాష్ట్రాల మధ్య జరుగుతున్న వి వాదం నేపథ్యంలో తమిళనాడు సిఎం ఎంకె స్టాలిన్ ఆధ్వర్యంలో శనివారం నా డు పలు రాష్ట్రాల ముఖ్యనాయకుల స మావేశం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇప్పటికే పలు రాష్ట్రాల ము ఖ్యనేతలు నేడు చెన్నై చేరుకున్నారు. మ రి కొందరు రేపు ఉదయం చెన్నైకి రానున్నారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,కర్ణాటక, ఒడిశా, కేరళ, పశ్చి మ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలనుంచి వ స్తున్న నాయకులకు ఎంకే స్టాలిన్ స్వాగ తం చెబుతూ ఓ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన కు జాతీయ ఉద్యమం చేపట్టాల్సిన అవసరాన్ని స్టాలిన్ నొక్కి చెప్పా రు. కేంద్రంలో అధికార బీజేపీ కోరుతున్నట్లు 2026 జనాభా లెక్కల ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.పలు రాష్ట్రాలు ముఖ్యంగా దక్షిణా ది రాష్ట్రాలు చాలా నష్టపోవల్సి వస్తుంద ని ఆయన పేర్కొన్నారు. ఈ రాష్ట్రాల ప్రా తినిధ్యం లోక్ సభలో తగ్గిపోతుందని తె లిపారు. ఎంపీ సీట్లు తగ్గి పోవడమే కాక, ఈ రాష్ట్రాల హక్కులకు భంగం వాటిల్లుతుందని, ఫెడరల్ వ్యవస్థకు కూడా ముప్పుగా పరిణమించగలదని ఆయన అభిప్రాయ



పడ్డారు.అందువల్ల ఈ అంశంపై బీజేపీ యేతర పార్టీలన్నీ ఒకే తాటి పైకి వచ్చి ఏకమై పోరు సాగించాల్సి ఉందని ఎంకే స్టాలిన్ పేర్కొన్నారు. మార్చి 22 న జరిగే సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఒడిశా లోని బీజేడీ సభ్యులు, పశ్చిమ బెంగాల్ నాయకులు, పంజాబ్ ముఖ్యమంత్రి , వామపక్ష పార్టీల నాయకులు ఇతరులు హాజరు కానున్నారు. ఈ నాయకులు లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన వల్ల జరిగే నష్టాన్ని చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

2లో.

# రాజకీయ లబ్దికోసమే హిందీ వివాదం

**(మొదటి పేజీ తరువాయి)**

. భాష పేరిట ఇప్పటికే దేశంలో చాలా వరకు విభజన వచ్చిందని, ఇకపై ఎంతమాత్రం జరగబోదని రాజ్యసభలో వ్యాఖ్యానించారు. దక్షిణాది భాషలకు కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకమని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అమిత్‌షా మండిపడ్డారు. అలాగైతే తాను గుజరాత్ నుంచి, నిర్మలా సీతారామన్ తమిళనాడు నుంచి ప్రభుత్వంలో మంత్రులుగా ఎలా వ్యవహరిస్తున్నామని ప్రశ్నించారు. ఇంజినీరింగ్, మెడికల్ విద్యను తమిళంలో అందించాలని తమిళనాడు ప్రభుత్వానికి గత రెండేళ్లుగా కోరుతున్నా. దానివల్ల మీ ఆర్థిక ప్రయోజనాలు నెరవేరవని భయపడుతున్నారని డిఎంకెకు చురకలంటించారు. మేం అధికారంలోకి వస్తే మెడికల్, ఇంజినీరింగ్ విద్యను తమిళ భాషలోనే అందిస్తాంమని అమిత్‌షా అన్నారు. తమిళనాడు అసెంబ్లీకి వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. హిందీ ఏ భాషకూ పోటీ కాదని, అన్ని భాషలకూ సోదర భాష అని పేర్కొనారు. ఈ మేరకు రాజ్యసభలో ఆయన వివిధ అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి మధ్య జాతీయ విద్యావిధానం, త్రిభాష అంశంపై వివాదం నెలకొన్న వేళ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొన్ని పార్టీలు తమ సొంత రాజకీయ ప్రయోజనాల కోసం భాష అంశాన్ని వివాదం చేస్తున్నాయి. వారి అవినీతిని దాచుకునే ప్రయత్నిస్తున్నాయి. దేశంలోని అన్ని భాషలూ దేశానికి ఓ నిధి లాంటిది. హిందీ కూడా ఇతర భాషలకు సోదర భాషే అని అమిత్ షా అన్నారు. భాష పేరిట విభజన తీసుకొచ్చేందుకు చేపట్టే చర్యలేవీ ఫలించవన్నారు. మోదీ ప్రభుత్వం రాజ్యభాషా విభాగాన్ని ఏర్పాటు- చేసిందని చేశారు. తెలుగు, తమిళం, పంజాబీ, అస్సామీ.. ఇలా అన్ని భాషలనూ ప్రాచుర్యం కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇకపోతే ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం పట్ల కఠిన వైఖరి అనుసరిస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. కశ్మీర్‌లో ఇప్పుడు సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయని, అక్కడి యువకులు ఉద్యోగాలు చేసుకుంటు-న్నారని తెలిపారు. సినిమాహాళ్లు నిండుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వాల పనితీరుపై మండిపడ్డారు. అవి ఉగ్రవాదుల పట్ల మెతకవైఖరి అనుసరించాయని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలోని ఉగ్రవాదం, తీవ్రవాదం దేశ వృద్ధికి ఆటంకాలు. వాటి వల్ల 92వేల మంది ప్రాణాలు కోల్పోయారు. మోదీ ప్రభుత్వ పాలనలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం వల్ల మరణాలు 70 శాతం తగ్గాయి. ఉగ్రఘటనలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. ఆర్టికల్ 370ని రద్దు చేయడం ద్వారా 'ఒకే రాజ్యాంగం- ఒకే జెండా' అనే రాజ్యాంగ నిర్మాతల కలను మోదీ ప్రభుత్వం నెరవేర్చింది. ఇప్పుడు కశ్మీర్‌లో సాయంత్రం పూట కూడా సినిమాహాళ్లు తెరిచే ఉంటు-న్నాయి. జీ20 సమావేశాలు జరిగాయి. 2019 నుంచి 2024 వరకు అక్కడి యువతకు 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. స్వయం ఉపాధి పొందుతున్న వారి సంఖ్య, పెట్టు-బడులు పెరిగాయన్నారు. ఉరి, పుల్వామా ఘటనలు జరిగిన రోజుల వ్యవధిలో మెరుపు దాడులు,

వైమానిక దాడులు చేసిన ఈ ప్రభుత్వం పాకిస్థాన్‌కు గట్టి బదులిచ్చింది. అలాగే మార్చి 31, 2026 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమవుతుంది. రాజకీయ భావజాలం మద్దతున్న ఉగ్రవాదాన్ని విస్తరించకుండా అడ్డుకుంటాం. అలాగే రూ.1.25 లక్షల కోట్ల విలువైన డ్రగ్స్‌ను సీజ్ చేశామని కేంద్రహోంశాఖ పనితీరుపై చర్చ సందర్భంగా అమిత్ షా వెల్లడించారు.

# వడగండ్ల.. కడగండ్లు

నిజామాబాద్‌మార్చి21(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణలోని పలు జిల్లాల్లో శుక్రవారం అకాల వర్షాలు అతలాకుతలం చేశాయి. ఉత్తర తెలంగాణలోని క రీంనగర్, మంచిర్యాల, ఆదిలాబాద్‌తోపాటు నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఉత్తర తెలంగాణలో పలు ప్రాంతాల్లో వడగళ్ల వాన దంచి కొట్టింది. కరీంనగర్, జగిత్యాల, మంచిర్యాల, జిల్లాల్లో భారీ వడగళ్ల వా న కురిసింది. మంచిర్యాల, కొరుముం భీం, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లా లో వర్షం బీభత్సం సృష్టించింది. మంచిర్యాల, లక్సెట్టిపేట మండలంలో వర్షం తో పాటు ఈదురు గాలులు వీశాయి. పలు ప్రాంతాల్లో చెట్లు నేలకొరిగాయి. పలు ప్రాంతాల్లో దుకాణాల పైకప్పులు ఎగిరిపోయాయి. పెద్దపల్లి జిల్లా కేం ద్రంతో పాటు పలు గ్రామాల్లో వడగళ్ల వాన కురిసింది. ఉదయం నుండి సూ ర్యుడి ప్రతాపంతో జనం అల్లాడారు.ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వాన కురవడంతో వాతావర ణం ఒక్కసారిగా చల్లబడింది. పెద్దపల్లి మండలంతో పాటుగా ధర్మారం, రామగిరి మండలాల్లోని పలు గ్రామాల్లో భారీ గా వర్షం కురిసింది. రాజన్న సిరిసిల్ల జి ల్లా, కోనరావుపేట మండలం, బావుసాయిపేటలో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. పంటలు తడవడంతో వరి, మామిడి రైతులు ఆందోళన చెందారు. పంట చేతికొచ్చే సమయంలో చెడగొట్టువాన దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలో కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న పం ట నేలకొరిగింది. శుక్రవారం సాయం త్రం నాలుగు గంటల నుంచి కురిసిన వర్షానికి చేతికి అందే పంట పూర్తిగా ధ్వంసమైందని రైతులు వాపోయారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షంతో ని యోజకవర్గంలోని రోడ్లు జలమయమయ్యాయి. వర్షం ధాటికి తీవ్రంగా నష్టపోయామని రైతులు అన్నారు. ధర్మారం మండల కేంద్రంలో భారీ వర్షం కురుస్తూనే ఉంది. గత మూడు గంటలుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురుస్తుండగా%% మామిడి తోటలకు అనువైన ప్రాంతమైన ధర్మారం మండలంలో ఈదురు గాలులతో పలుచోట్ల మామిడికాయలు నేలపాలయ్యాయి.

నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు ధర్పల్లి, సిరికొండ మండలాల్లో వర్షం పడింది. నిజామాబాద్ మార్కెట్ యార్డులో అరబెట్టిన పసుపు కుప్పల్లోకి వర్షం నీరు చేరింది. లింగంపేట్ మండలం, లింగంపల్లిలో వడగళ్ల వానకు రెండు గేదెలు మృతి చెందాయి. ఈదురు గాలులకు చెట్లు విరిగి కరెంటు లైన్‌పై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. దోమకొండ మండలం, సంగమేశ్వరులు బస్టాండ్ సమీపంలో వైరు తెగి కింద పడింది. దాంతో కరెంటు నిలిచిపోయింది. దోమకొండలో చెట్లు విరిగి ఎల్టీ లైన్‌పై పడటంతో లైన్ బ్రేక్ అయింది. ఎస్ఎస్ 58 సమీపంలో ఎల్‌టి లైన్ తెగి పడిపోయింది. దీంతో దోమకొండలో కరెంటుకు అంతరాయం కలిగింది. బీబీపేట రోడ్డులో చెట్లు విరిగిపడడంతో వాహనాదారులకు అంతరాయం కలిగింది. కరెంటు నిలిచిపోయింది. దోమకొండలోని హాస్పిటల్ ఎదురుగా ఉన్న టీ స్టాల్ కొట్టుకొని పోయింది. రాజంపేట మండలంలో మొక్కజొన్న పంటలు నేలకొరిగాయి. రాజంపేట గ్రామానికి చెందిన బోయిని ఆంజనేయులుకు చెందిన మూడెకరాల మొక్కజొన్న పూర్తిగా నేలకొరిగి ధ్వంసమైంది.మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలంలో శుక్రవారం సాయంత్రం వడగండ్ల వర్షం కురవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని గూడెం, నంబాల, నర్సాపూర్, దండేపల్లి, కన్నెపల్లి, తదితర గ్రామాల్లో అరగంట పాటు ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వర్షం కురిసింది. వరి పంట సాగు చేసిన రైతులు ఆందోళనకు గురయ్యారు. వరి పొలాలు పొట్ట దశలో, మరికొన్ని ఈనే దశలో ఉండడం వల్ల వరి తప్ప పోతుందని రైతులు దిగులు పడుతున్నారు. ముందుగా నాటు వేసిన వరి పొలాలు గొలక దశలో ఉండడంతో వడగండ్ల వర్షంతో వరి గింజలు రాలాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మామిడితోటల్లో వడగండ్ల వర్షంతో పూత, పిందెలు రాలాయి. మున్సిపాలిటీ పరిధితోపాటు మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం అనుకోని విధంగా వర్షం కురిసింది. కొన్ని ప్రాంతాల్లో వడగండ్ల వాన కురియడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరబోసిన మొక్కజొన్న వర్షానికి తడిసి రైతులకు తీవ్ర నష్టం చేకూరింది. పొట్ట దశలో ఉన్న వరి సైతం నేల వాలడంతో వరి రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొన్నారు.

# పదేళ్ల కాలంలో ఆర్థిక అరాచకం

హైదరాబాద్ మార్చి21(జర్నలిస్ట్ వార్త):

తెలంగాణలో గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 16.70 లక్షల కోట్ల నిధులు ఖర్చు చేశారని, అయితే ఆ మొత్తంతో ఏం నిర్మించారో, ఏం సాధించారో చెప్పాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రశ్నించారు. కేసీఆర్ నేతృత్వంలోని గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ పాటించకుండా విచ్చలవిడిగా అప్పులు చేసిందని ఆయన ఆరోపించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లక్షల కోట్లు ఎందుకు ఖర్చు చేశారో చెప్పాలని నిలదీశారు.నాగార్జున సాగర్ నిర్మించారా? శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారా? ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించారా? విమానాశ్రయం నిర్మించారా? అంటూ ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక్కదానికే లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని, అదీ కూలిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్ల అప్పులు తెచ్చి ఏం చేశారని ఆయన ప్రశ్నించారు. సింగరేణికి కూడా రూ. 77 వేల కోట్లు బకాయిలు పెట్టి పోయారని ఆరోపించారు. అసెంబ్లీ ఆమోదం లేకుండానే రూ. 2.30 లక్షల కోట్లను ఖర్చు చేసిన విషయాన్ని కాగ్ వెల్లడించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పదేళ్లలో ఏ గ్రామంలో అయినా డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించారా? అని ఆయన ప్రశ్నించారు.

గత ప్రభుత్వం భారీ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, నిధులను పూర్తిగా ఖర్చు చేయలేదని ఆయన ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డును రూ. 7 వేల కోట్లకే 30 ఏళ్ల కాలానికి అమ్మేశారని ఆరోపించారు. తద్వారా భవిష్యత్తులో ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని కూడా ముందే తీసుకున్నారని విమర్శించారు. నెరవేర్చలేని హామీలు ఇచ్చి



కేసీఆర్ ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.2016-17లో రూ. 8 వేల కోట్లు, 2018-19లో రూ. 40 వేల కోట్లు, 2021-22లో రూ. 48 వేల కోట్లు, 2022-23లో రూ. 52 వేల కోట్లు, 2023-24లో రూ. 58,571 కోట్లు ఖర్చు చేయలేదని ఆయన పేర్కొన్నారు.ద

### అభివృద్ధికి స్పీడ్ బ్రేకర్‌లా రేవంత్ పాలన

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పరుగులు తీసిన రాష్ట్ర ప్రగతి రథానికి రేవంత్‌రెడ్డి మార్క్ పాలన స్పీడ్ బ్రేకర్‌లా మారిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. టాప్‌గేర్ నుంచి రాష్ట్రం క్రమక్రమంగా రివర్స్ గేర్‌లో పడే ప్రమాదం కనిపిస్తోందన్నారు. కాంగ్రెస్ మాయమాటలు ఎక్కువకాలం నిలవవని, వారి కుటిల నీతి ప్రజలకు అర్థమైందన్నారు. 'కాంగ్రెస్ నేత రాహుల్ దేశమంతా తిరుగుతూ మొహబ్బత్ కీ దుకాన్ (ప్రేమలు పంచే వేదికలు) అంటుంటే.. రేవంత్ తన పాలనతో నఫ్రత్ కా మకాన్ (విద్వేషపు ఇల్లు)గా మార్చారు. ఇందిరమ్మ రాజ్యం వస్తదంటే జనం ఏమో అనుకున్నరు. చివరికి ఎమర్జెన్సీ నాటి పరిస్థితులు పునరావృతమవుతున్నాయి. 6 గ్యారంటీల అమలేమో గానీ.. ఏడో గ్యారంటీగా ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నారు' అని హరీశ్ ధ్వజమెత్తారు. రేవంత్‌ను ఎన్నుకున్న ఒకే ఒక ఎర్రర్ కారణంగా టెర్రర్‌ను చవిచూపిస్తున్నారంటూ ఆక్షేపించారు. శుక్రవారం శాసనసభలో 2025-26 బడ్జెట్‌పై హరీశ్‌రావు మాట్లాడారు. "బడ్జెట్‌లోని 72 పేజీలు, 500 పేజీల పెన్‌డ్రైవ్‌లోని అంశాలన్నీ చదివాను. ఎన్నికల ముందు నో ఎల్ఆర్ఎస్, నో బీఆర్ఎస్ అని పిలుపునిచ్చి.. అధికారంలోకి రాగానే ముక్కు పిండి ఎల్ఆర్ఎస్ వసూలు చేస్తున్నారు. ఆ రోజు ప్రభుత్వ భూములను అమ్ముతుంటే.. భూములు పెద్దలిచ్చిన ఆస్తి అని, అమ్మవద్దని అన్నరు. ఇవాళ మాత్రం అమ్మేస్తున్నరు. గత బడ్జెట్‌లో 4.5 లక్షల ఇళ్లు కడతామని చెప్పి.. నాలుగు ఇళ్లు కూడా కట్టలేదు. జాబ్ క్యాలెండర్.. జాబ్‌లెస్ క్యాలెండర్ అయింది. ఆరు పెండింగ్ ప్రాజెక్టుల్లో ఒక్కటీ పూర్తికాలేదు. బడ్జెట్‌లో అంకెల గారడీ తప్ప ఏమీ లేదు" అని హరీశ్ ధ్వజమెత్తారు. మహిళలకు వడ్డీలేని రుణం ఇవ్వనందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ప్రధాని మోదీ విదేశీ పర్యటనల ఖర్చు రూ. 258కోట్లు

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనల ఖర్చును కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ప్రధాని విదేశీ పర్యటనల ఖర్చును తెలపాలని కోరగా విదేశాంగ శాఖ బదులిచ్చింది. గత మూడు సంవత్సరాలుగా ప్రధానమంత్రి విదేశీ పర్యటనల ఏర్పాట్లపై భారత రాయబార కార్యాలయాలు చేసిన మొత్తం ఖర్చును, హోటల్ ఏర్పాట్లు, కమ్యూనిటీ రిసెప్షన్లు, రవాణా, ఇతర ఖర్చుల వివరాలను ఆయన అడిగారు.

ఖర్గే అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా సమాధానం ఇచ్చారు. 2022 మే నుంచి 2024 డిసెంబర్ వరకు ప్రధాని 38 విదేశీ పర్యటనలకు వెళ్లగా రూ. 258కోట్లు ఖర్చయినట్లు తెలిపారు. ఇందులో అత్యధికంగా 2023 జూన్‌లో జరిగిన అమెరికా పర్యటనకు రూ.22కోట్లు ఖర్చు అయినట్లు వెల్లడించారు. అదే 2024 సెప్టెంబర్ లో యూఎస్ పర్యటనకు రూ.15.33కోట్లు ఖర్చయిందన్నారు.కాగా, 2022 నుంచి 2024 మధ్య ప్రధాని మోదీ సందర్శించిన విదేశీ దేశాల జాబితాలో అమెరికా, జపాన్, జర్మనీ, కువైట్, డెన్మార్క్, ఫ్రాన్స్, యూఏఈ, ఉజ్బెకిస్థాన్, ఇండోనేషియా, ఆస్ట్రేలియా, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, గ్రీస్, పోలాండ్, ఉక్రెయిన్, రష్యా, ఇటలీ, బ్రెజిల్, గయానా ఉన్నాయి.

# సిబిఐని ప్రతివాదిగా చేర్చండి

**(మొదటి పేజీ తరువాయి)**

ఇప్పటికే దాదాపు నాలుగేళ్లుగా ఈ కేసు విచారణ కొనసాగుతున్నా.. పురోగతి ఏమీ లేదని సునీత తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టులో విచారణ సందర్భంగా సునీత తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. 2019 మార్చి 14న అర్ధరాత్రి ఈ హత్య చోటు-చేసుకుందని.. సీబీఐ అధికారులు విచారణ చేపట్టి ఇప్పటికే రెండు ఛార్జిషీట్‌లు దాఖలు చేశారన్నారు. ఇంకా సీబీఐ కోర్టులోనే విచారణ కొనసాగు తోందని.. దీన్ని ఆరు నెలల్లోగా ముగించేలా కోర్టును ఆదేశించాలని హైకోర్టును కోరారు. సీబీఐ అధికారులు ఇప్పటికే కొన్ని పత్రాలకు సంబంధించి హార్డ్ డిస్క్‌లో ప్రతివాదుల తరఫు న్యాయవాదులకు ఇచ్చారనీ.. అయితే, హార్డ్‌డిస్క్‌లో ఉన్న కాపీలు ఓపెన్ కావడంలేదు గనక నేరుగా ప్రింటింగ్ ప్రతులు కావాలని వారు కోరిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే, లక్షల సంఖ్యలో పేజీలు ఉండటంతో ప్రింటింగ్‌కాపీలు ఇవ్వడం కుదరదు గనక హార్డ్ డిస్క్‌లను ఓపెన్ చేయాలని సీబీఐ అధికారులు చెబుతుండటంతో.. దాదాపు 15 నెలలుగా విచారణ ముందుకు సాగడంలేదని సునీత న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే, సునీత ప్రధానంగా సీబీఐ అధికారులతో పాటు- తన తండ్రి హత్య కేసులో నిందితులుగా ఉన్నవారందరినీ ప్రతివాదులుగా చేర్చారు. ఈ అంశంపై విచారణ జరిపిన ప్రత్యేక ధర్మాసనం సీబీఐతో పాటు- ఈ కేసులో నిందితులందరికీ నోటీ-సులు వ్యక్తిగతంగా నోటీ-సులు ఇచ్చేందుకు సునీత న్యాయవాదికి అనుమతి ఇచ్చింది. ఈ కేసు తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి నివాసంలో నోట్ల కట్టలు

**(మొదటి పేజీ తరువాయి)**

జస్టిస్ యశ్వంత్ వర్మ ఆ సమయంలో ఢిల్లీలో లేరు. అగ్నిప్రమాదం గురించి కుటుంబ సభ్యులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. మంటలు ఆర్పివేసిన తర్వాత, అగ్నిమాపక సిబ్బందికి ఒక గదిలో భారీగా నోట్ల కట్టలు కనిపించాయి. దీనిని అధికారులు ఐటీ లెక్కల్లో చూపించని డబ్బుగా గుర్తించారు.స్థానిక పోలీసులు ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయగా, వారు ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా దీనిపై తీవ్రంగా స్పందించారు. వెంటనే కొలీజియం సమావేశం ఏర్పాటు చేశారు. జస్టిస్ వర్మను వెంటనే బదిలీ చేయాలని కొలీజియం ఏకగ్రీవంగా నిర్ణయించింది. ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు. ఆయన 2021 అక్టోబర్‌లో అలహాబాద్ నంచే ఢిల్లీ హైకోర్టుకు వచ్చారు.అయితే, కొలీజియంలోని కొంతమంది సభ్యులు ఈ ఘటనను బదిలీతో వదిలేస్తే న్యాయవ్యవస్థ ప్రతిష్ఠ మసకబారుతుందని అభిప్రాయపడ్డారు. జస్టిస్ వర్మను రాజీనామా చేయమని అడగాలని, నిరాకరిస్తే పార్లమెంటు ద్వారా తొలగించేందుకు సిఫార్సు చేయాలని కొందరు అభిప్రాయపడ్డారు.రాజ్యాంగ న్యాయస్థానం న్యాయమూర్తులపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు 1999లో సుప్రీంకోర్టు ఒక విధానాన్ని రూపొందించింది. దీని ప్రకారం, ఫిర్యాదు అందిన వెంటనే ప్రధాన న్యాయమూర్తి సంబంధిత న్యాయమూర్తి నుంచి వివరణ కోరుతారు. ఒకవేళ సమాధానం సంతృప్తికరంగా లేకపోతే, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ఇద్దరు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో ఒక విచారణ కమిటీని ఏర్పాటు చేస్తారు.?

# మరిన్ని సహకార సంఘాలు ఏర్పాటు చేయాలి

**(మొదటి పేజీ తరువాయి)**శుక్రవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ, అధికారులు భేటీ అయ్యారు. సిఎంకు శాలువాతో సత్కరించారు. ఆర్ఐడిఎఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు, మైక్రో ఇరిగేషన్‌కు ని ధులు ఇవ్వాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చైర్మన్‌ను కోరారు. స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సిఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఐకేపి, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని సిఎం కోరారు. 'కొత్త జిల్లా ల్లో డిసిసిబిలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబా ర్డ్ చైర్మన్ ప్రతిపాదించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మం జూరైన నాబార్డు స్కీం నిధులు మార్చి 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీంలకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సిఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీలిమిటేషన్ ప్రతిపాదన వల్ల ప్రాంతీయ విభేదాలు తలెత్తుతాయి:కెటిఆర్

డీలిమిటేషన్ ప్రతిపాదన వలన ప్రాంతీయ విభేదాలు తలెత్తుతాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యానించారు. కొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం పెరిగి మరికొన్ని రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గడం వల్ల అనేక ప్రాంతీయ మధ్య అసమానతలు ఏర్పడి దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెన్నైలో శనివారం జరగనున్న దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి హాజరయ్యేందుకు శుక్రవారం రాత్రి కెటిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రతినిధి బృందం చెన్నై చేరుకున్నది. ఈ సందర్భంగా చెన్నైలో కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. దక్షిణ భారతదేశానికి కేంద్రం ఇచ్చే నిధుల కన్నా వచ్చే నిధులు మరింతగా తగ్గిపోతాయని చెప్పారు. కేంద్రం నుంచి అందే సహాయంతో పాటు దక్షిణాదికి రాజకీయ ప్రాతినిధ్యం పూర్తిగా తగ్గిపోతుందని అన్నారు.భారతదేశ అభివృద్ధికి సహకరించిన దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతనిధినిద్యం తగ్గడం అన్యాయం అని పేర్కొన్నారు. జనాభా నియంత్రణ కోసం పాటుపడిన రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని, డిలిమిటేషన్ ప్రతిపాదనను తమ పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. భారతదేశ చరిత్రలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు అత్యంత కీలకమైనవి అని వ్యాఖ్యానించారు. ఈ అంశంపైన అందరం గట్టిగా కొట్లాడాలి.. వ్యతిరేకించాలి అని, లేకుంటే భవిష్యత్తు తరాలు క్షమించవు అని పేర్కొన్నారు. ఇప్పుడు మౌనంగా ఉంటే చరిత్ర మనల్ని క్షమించదని అన్నారు. అత్యంత కీలకమైన ఈ సందర్భంలో అందరూ కలిసి ఐక్యంగా ముందుకు నడవాలని కోరారు. భవిష్యత్తు రాజకీయాలను సమూలంగా మార్చే ఈ పరిణామం పైన అందరూ మాట్లాడాలని అన్నారు.

జర్నలిస్ట్ వార్త

శనివారం 22 మార్చి 2025

# సోదర భావాన్ని పెంపొందించే ఇఫ్తార్ విందు

**- మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ - ప్రజా ప్రభుత్వంలో ముస్లింలకు పెద్దపీట**





**ఖాజీపేట/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తుందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున ఖాజీపేట దర్గాలో నిర్వహించిన ప్రభుత్వ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఖాజీపేట దర్గా పీఠాధిపతి కుసుర్ పాషా, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని రంగాల్లోనూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రరాజ్యంగా ఆవిర్భవించాలని కోరుతూ పవిత్ర రంజాన్ మాసంలో ప్రత్యేకంగా ప్రార్థనలు చేయాలని ఆయన ముస్లిం సోదరులకు విజ్ఞప్తి చేశారు. రంజాన్ ఇఫ్తార్ విందుల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేసి ముస్లింలకు పెద్దపీట వేసింది అన్నారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 7 ప్రధాన మసీదుల్లో ఇఫ్తార్ వేడుకలకు నిధులను కేటాయించిందని తెలిపారు. అనంతరం రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# మీడియా పాలసీని ప్రకటించాలి

**: పురుషోత్తం నారగౌని**

**- తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక**

**- పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి**

**- తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**



మంచిర్యాల/మార్చి21(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వం తాత్కాలికమైన నిర్ణయాలు తీసుకోకుండా జర్నలిస్టుల సంబంధిత అవసరాలపై సమగ్రమైన మీడియా పాలసీని రూపొందించి దేశానికే ఆదర్శంగా నిలవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని అన్నారు. శుక్రవారం తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ మంచిర్యాల జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యకతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రావిర్భావం కోసం, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో కీలక పాత్ర పోషించిన పత్రికలు, ఛానల్ కృషి చేశాయని తెలిపారు. అలాంటి పత్రికలు, చానళ్ళకు సమస్య ఉంటే ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న యూనియన్లు జర్నలిస్టుల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే పరిమితమయ్యాని చెప్పారు. అలా కాకుండా తాము ఒక ప్రత్యామ్నాయ జర్నలిస్టు ఉద్యమ నిర్మాణానికి శ్రీకారం చూట్టామని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అవునూరి సంపత్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కె .సురేష్ పాల్గొన్నారు.

**నూతనంగా మంచిర్యాలలో ఎన్నికైన కమిటీ సభ్యులు**

జిల్లా అధ్యక్షులుగా యు.రాజు పటేల్, ప్రధాన కార్యదర్శిగా కె.అరుణ్ కుమార్, కోశాధికారిగా ఎం.మనోజ్, ఉపాధ్యక్షులుగా బి.రాజశేఖర్, ఆర్.అరుణ్ కుమార్, కే. సారయ్య, బి. శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా టి. శ్రీనివాస్, ఎం వినోద్, ఏ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా రాము, సూర్యనారాయణ, వెంకటేష్, లక్ష్మణ్, ఈసీ మెంబర్లుగా బి. వెంకటేష్, బి. రవీందర్, రాజేశ్వర్ రావు, షంషీద్, సతీష్ ఎన్నికైనట్లు తెలిపారు.

# పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్







హనుమకొండ/మార్చి21(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పున్నేలు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. పరీక్ష కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. వార్షిక పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, తహసీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.

**చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్**

పున్నేలు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో వేసవికాలం దృష్ట్యా పాఠశాల ఎదురుగా చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చలివేంద్రం



నిర్వహణ బాగుండేలా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సునీల్ కుమార్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఐనవోలు ఆర్ఐ మరుపట్ల మల్లయ్య, ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

పర్వతగిరి/మార్చి21(జర్నలిస్ట్ వార్త): పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఉండగా విద్యార్థులు సమయానికి హాజరై పరీక్షలు రాశారు. హై స్కూల్ పర్వతగిరి సెంటర్ లో 200 మంది విద్యార్థులకు గాను 198 మంది విద్యార్థులు హాజరయ్యారు. మోడల్ స్కూల్ సెంటర్లో 179 మంది విద్యార్థులు పూర్తిగా హాజరయ్యారు. సోషల్ వెల్ఫేర్ సెంటర్లో 157 మంది విద్యార్థులు పూర్తిగా హాజరయ్యారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ కే.శ్రీనివాస్ జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పరీక్ష కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి, పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# నాడు కళ కళ.. నేడు వెలవెల

**- పూర్తిగా అడుగంటుతున్న పర్వతగిరి రిజర్వాయర్**





**పర్వతగిరి/మార్చి 21( జర్నలిస్టు వార్త)** పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్లో నీటి నిలువ లేకపోవడంతో బోసిపోయి కనిపిస్తుంది. గత ఏడాది జూలై నెలలో నిండుగా నీళ్లు ఉండటంతో మత్తడికి చేరువగా వచ్చాయి. ప్రస్తుతం నీటి నిలువలు లేక అడుగంటి పోయాయి. రిజర్వాయర్ కు చిన్న పాటి రిపేర్లు ఉండడంతో వాటిని పూర్తిచేసి నీటిని నింపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నాడు కళకళ లాడిన రిజర్వాయర్ నేడు వెలవెలబోతూ కనిపిస్తుండడానికి ఆశ్చర్యం లేకపోయింది.

# ఉచిత ఆటో సర్వీస్ అందిస్తున్న లతీఫ్ బాయ్ ,




**వైరా/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఉచిత ఆటో సర్వీస్ అందిస్తున్న లతీఫ్ బాయ్ సేవలు అభినందనీయ్యమని విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. శుక్రవారం వైరా మండలం సిరిపురం కేజీ గ్రామంలో లతీఫ్ గర్భిణీ స్త్రీలకు ఉచిత సర్వీస్ ఆటోలో గరికపాడు జడ్పీఎస్ఎస్ హైస్కూల్ పదో తరగతి విద్యార్థులను వైరా లోని పరీక్షా కేంద్రం వరకు ఫ్రీగా తీసుకువెళ్లి పరీక్షల అనంతరం వారి గ్రామాలకు పరీక్షల చివరి రోజు వరకు ఉచితంగా సర్వీస్ చేస్తానని ఆటో డ్రైవర్ లతీఫ్ బాయ్ తెలిపారు.పదో తరగతి మొదటి పరీక్ష రాసిన విద్యార్థులందరికీ, గర్భిణీ లకు వేసవి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల ఉచితంగా ఆటో సర్వీస్ అందిస్తున్నట్లు వివరించారు. పదవ తరగతి అనేది మొదటి మెట్టు కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థిలు భావించాలన్నారు. ప్రశాంతంగా పరీక్షలు రాసి, మంచి మార్కులను సాధించాలని ,రాబోయే రోజుల్లో మండలానికి మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ఉచిత ఆటో సర్వీస్ ను సద్వినియోగం చేసుకోవాలనారు. ఈ సందర్భంగా లతీఫ్ బాయ్ కి ,విద్యార్థులు తల్లిదండ్రులుఅభినందించారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



తల్లాడ/మార్చి21(జర్నలిస్ట్ వార్త): తల్లాడ మండల బిజెపి అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు జరిగాయి. ఖమ్మం జిల్లా నూతన భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఎన్నికైన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం లో మొదటిసారిగా తల్లాడ లో ఆయనకు బిజెపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు నివాసంలో బిజెపి జాతీయ నాయకుడు, తెలంగాణ కోర్ కమిటీ సభ్యుడు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జన్మదిన సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు ఆ వేడుకల్లో పాల్గొని కేకులు కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి సామాజిక సేవకు అంకితమైన పార్టీ సేవా కార్యక్రమాలు ప్రజలు హృదయాల్లో పార్టీకి స్థానాన్ని కల్పిస్తాయని పొంగులేటి సుధాకర్ రెడ్డి పుట్టినరోజు ఎలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.బిజెపి పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు పార్టీ బలోపేతానికి ఐకృత గా సైనికులు లాగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బిజెపి మండల నాయకులు జిల్లా అధ్యక్షుని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్,జిల్లా కార్యదర్శి మున్నా మిశ్రా, మాజీ ఎంపీటీసీ చల్లా తిరుమలాదేవి, ఉదయగిరి రామారావు, మల్లేడు వెంకటయ్య, రాయల రమేష్, పులి వెంకటేశ్వర్లు, గొలమందుల నరేష్, వేమారెడ్డి సాయి చందు, చౌడ నాగేశ్వరరావు, కటికి నరసింహారావు, చల్లా రాము, అశోక్ బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



రాయపర్తి/మార్చి 21(జర్నలిస్ట్ వార్త): మండలంలోని కొండూరు గ్రామంలో రంజాన్ పండుగ ఉపవాస పర్వదిన సందర్భంగా శుక్రవారం ముస్లిం సోదరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దావత్ – ఇ – ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి,మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ సీనియర్ నాయకులు బందెల బాలరాజ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ కర్ర సరితరవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,మాజీ ఎంపీటీసీ ఐత రా%శీ%చందర్,ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, ప్యాక్స్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య,దేశబోయిన ఉపేందర్, కొమ్ము రాజు, నేరెళ్ల మహేష్, షేరజ్ పాషా, ఎండీ ఇబ్రహీం, పూస కుమార్, నేరెళ్ల రాములు, కొమ్ము కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి దంపతులు

**-టీటీడీ తరహాలో వైటిడి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి. -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట/మార్చి21(జర్నలిస్ట్ వార్త): యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని శుక్రవారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలోకి స్వాగతం పలికి అనంతరం పూజా కార్యక్రమం నిర్వహించారు.స్వామివారి దర్శనానంతరం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ టీటీడీ తరహాలో వైటిడి ఏర్పాటు చేయడం ప్రత్యేక నిధులు ప్రత్యేక పాలక మండలి ద్వారా దేవాలయ అభివృద్ధితోపాటు తెలంగాణ రాష్ట్రం తో పాటు



ఉమ్మడి తెలుగు రాష్ట్రాల లోని భక్తులు ప్రజలందరూ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకుని రాబోయే రోజుల్లో దేశ ప్రజలను ఆకర్షించే స్థాయిలో యాదాద్రి ఉంటుందని, ఆ దిశగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు



అడుగులు వేస్తుందని అన్నారు.నర్సంపేట నియోజకవర్గ తో పాటు తెలంగాణ రాష్ట్రం ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, ఆశాభావం వ్యక్తం చేశారు.

# స్థానిక సంస్థలలో యువతకు తగిన ప్రాధాన్యత

**- నియోజక వర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**





రాయపర్తి/మార్చి21(జర్నలిస్ట్ వార్త): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువకులకు తగిన ప్రాథమిక ఉంటుందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల స్థాయి యూత్ కాంగ్రెస్ నాయకుల సమీక్ష సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో యువత కీలకపాత్ర పోషించారని అన్నారు. యువతను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని, పార్టీలో కష్టపడే వారికి సరైన గుర్తింపు ఉంటుందని, అందరూ కలిసికట్టుగా పనిచేసి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి నేరుగా తీసుకురావాలని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వంపై విష ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాల విమర్శలను సమర్ధవంతంగా తిప్పి కొట్టాలని, అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వద్దకు తీసుకపోవాలని కోరారు. రానున్న స్థానిక ఎన్నికలలో, యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని, మరికొద్ది రోజులలో అమలు చేయబోతున్న రాజీవ్ యువ శక్తి, పథకం అందుకు ప్రత్యేక నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటీ రవీందర్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్ నాయక్, మండల యూత్ అధ్యక్షుడు బొమ్మెర కళ్యాణ్ గౌడ్, ఎండి మహిముద్, ఉబ్బని నవీన్, కందుకూరి కృష్ణ, పీరని ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# పక్షి జాతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది



బోథ్ మార్చ్ 21జర్నలిస్ట్ వార్త):పక్షి జాతులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సామాజిక కార్యకర్త, పక్షి ప్రేమికుడు జక్కుల వెంకటేష్ అన్నారు. శుక్రవారం ప్రపంచ అటవీ దినోత్సవన్ని పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ని జక్కుల వెంకటేష్, ఆడెపు శ్రీనివాస్ లు మరియాదాపూర్వకంగా కలిసి బర్డ్ ఫీడర్ ని బహూకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు రోజుకు భూతపం పెరగడం, అడవులు, ప్రకృతి వనరులు అంతరించిపోవడం జరుగుతుంది అనేక పక్షి జాతులు కూడా అంతరిస్తున్నాయి అని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మానవులదే అని వేసవి లో పెరిగే ఉష్ణోగ్రత్త ల వల్ల, నీరు దొరకక అనేక పక్షులు చనిపోతున్నాయని పోలీస్ స్టేషన్ లలో పక్షుల కోసం, మూగ జీవాల కోసం నీటి తొట్టెలు, పక్షులకు బర్డ్ ఫీడర్ లు, పక్షి గూళ్లు ఏర్పాటు చేయాలి అని కోరారు.

# 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





**భూపాలపల్లి/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** జిల్లా కేంద్రంలోని సింగరేణి, గిరిజన ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షా కేంద్రాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మపరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణ, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్ అనుమతి లేని కారణంగా సెల్ ఫోన్ ను వాహనంలో ఉంచి వెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు తొలి రోజంతటి ఉత్సాహంతో మిగిలిన అన్ని పరీక్షలను కూడా సమర్థవంతంగా వ్రాయాలని ఆకాంక్షించారు. అలాగే పరీక్షలు నిర్వహణ నిబంధనలను పకడ్బందీగా పాటించాలని అధికారులను ఆదేశించారు. మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మిగిలిన పరీక్షలు విద్యార్థులు ఏ విధమైన ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వ్రాసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో భద్రత, పర్యవేక్షణ, విద్యార్థులకు తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, టాయిలెట్ సదుపాయాల ఏర్పాట్లు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాసులు, పరీక్షా కేంద్రాల సిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి లో పది పరీక్షలు ప్రశాంతం



**రాయపర్తి/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** మండలంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్ష లు శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని ఎంఈఓ మామునూరి శ్రీధర్ తెలిపారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఉండగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 191 మంది విద్యార్థులకు గాను 191 మంది విద్యార్థులు, టీ.ఎస్ డబ్ల్యూఆర్ఎస్ లోమొత్తం 200 మంది విద్యార్థులకు గాను 200 మంది పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను డివో సి హెచ్ కృష్ణమూర్తి, సిఎస్ వేణు, డి వో సునీత, సిఎస్ బి .ప్రభాకర్, తహసిల్దార్ శ్రీనివాస్ పరీక్ష కేంద్రాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

# వడదెబ్బ బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలి

**-అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



**భూపాలపల్లి/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** వడదెబ్బ బారినపడకుండా అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులతో వేసవిలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడదెబ్బ తగలడానికి గల ప్రధాన కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రచారం చేపట్టి, ప్రజలను చైతన్యవంతులను చేయాలని సూచించారు. సమావేశంలో వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల వాల్ పోస్టర్లను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ప్రజలు సరైన జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య పరంగా వడదెబ్బ నుండి సురక్షితంగా ఉండడంతో పాటు ప్రాణ నష్టాలను తగ్గించుకోవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా వేడిని తట్టుకోలేని చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటలకు బయటికి రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయొద్దని, చేయాల్సి వస్తే ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలి తెలిపారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులు, ఎండ తగలకుండా తల కవరయ్యే విధంగా టోపి, కండువా, గొడుగు లాంటివి ధరించాలని అన్నారు. ఉపాధి హామీ పదకం పనులు జరిగే ప్రాంతాల్లోకూలీలకు నీడ సౌకర్యం, ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఏదేని అస్వస్థతకు గురైతే అలసత్వం వహించగా తక్షణ వైద్య సేవలు తీసుకోవాలని సూచించారు. నిల్వ పదార్థాలు తినొద్దని, సాధ్యమైనంత వరకు బయటి పదార్థాలు, వేపుళ్ళు వంటివి తగ్గించుకోవాలన్నారు. అత్యవసర సేవలకు 108, 102 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. రక్షణ చర్యలపై కార్మికులకు, వాహన డ్రైవర్లుకు, ఆయా శాఖల సిబ్బందికి, తద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పశువుల సంరక్షణ కూడా చాలా ముఖ్యమని వాటిని ఎండ నుండి కాపాడుకోవాల్సిన భాద్యత ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, డిపిఓ నారాయణరావు, ఎన్సీడీ పిఓ డా రవి రాథోడ్, వాణాశాఖ అధికారి మహ్మద్ సంధాని, వ్యవసాయ అధికారి వీరు నాయక్, సహాయ కార్మిక అధికారి వినోద, సిపిఓ బాబురావు, పశుసంవర్ధక శాఖ అధికారి డా కుమార స్వామి, డా ఉమాదేవి, డా సందీప్, డా శ్రీకాంత్, డా ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురవాలి



**తల్లాడ/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** ప్రజా మరుగుదొడ్లను వినియోగంలోకి తీసుకురవాలని సామాజిక కార్యకర్త ఎస్వీ రాఘవులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తల్లాడ మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం దారిలో ప్రజా మరుగుదొడ్లను స్థానిక ఎమ్మెల్యే చొరవతో ఎమ్మార్వో ఆఫీసుకి అతి సమీపంలోనే ప్రజా మరుగుదొడ్లను మహిళలకు పురుషులకు విడివిడిగా నిర్మించినారు. ఉపయోగకరంగా ఉంటుందని ప్రజలు భావించినారు ఇటీవల కాలంలో మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకా ప్రస్తుతం మరుగుదొడ్లకు తాళాలు వేశారు.

వివిధ ప్రభుత్వ ఇతర పనుల నిమిత్తం మండలానికి సంబంధించి వివిధ గ్రామాల నుండి అనేక తరగతుల ప్రజానీకం తమ అవసరాల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాల దగ్గరకు విరివిగా వస్తుంటారు ఇటీవల అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సంక్షేమ పథకాల నిమిత్తం డ్వాక్రా పనుల నిమిత్తం నారీమణులు,,మహిళామణులు ఎక్కువగా ప్రభుత్వ ఆఫీసులకు వస్తున్నారు. వీరు ఉదయం నుండి సాయంత్రం వరకు తమ పనుల నిమిత్తం ఆఫీసుల దగ్గరే ఉంటున్నారు వీరికి ప్రజా మరుగుదొడ్లు లేని కారణంగా చాలా ఇబ్బందులు పడుతునట్లు తెలిపారు. ఇప్పటికైనా ఒక మనిషిని గ్రామపంచాయతీ వారి తరఫున ఉంచి ప్రజా మరుగుదొడ్లను ఉపయోగంలోకి తీసుకురావాలని మహిళలందరికీ సౌకర్యవంతంగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు





# క్షయవ్యాధిని నిర్మూలించడంలో ప్రజలంత కలిసి రావాలి



ధర్మసాగర్/మార్చి 21(జర్నలిస్ట్ వార్త): క్షయవ్యాధిని నిర్మూలించడంలో ప్రజలంతా కలిసి రావాలని ప్రభుత్వ మెడికల్ ఆఫీసర్ గోపీనాథ్ అన్నారు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో.. వైద్య అధికారి డాక్టర్ గోపినాథ్ గారు మాట్లాడుతూ ఎండ్ టిబి- 2025 కార్యక్రమం లో భాగంగా గ్రామ ప్రజలందరికీ అవగాహన కలిగి ఉండాలని, క్షయవ్యాధిని నిర్మూలించడంలో ప్రజలంతా అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు సాయంత్రం పూట జ్వరం రావడం బరువు తగ్గిపోవడం ఆకలి తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వారు వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు వ్యాధి నిర్ధారణ అయినట్లయితే టీబి మందులు ఆశా వర్కర్ల ద్వారా ఇప్పించడం జరుగుతుంది. టీబీ వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తారని తెలిపారు. దీనితోపాటు టీబి మందులు వాడుతున్న వారికి పోషకాహార సహాయం కింద నెలకు 1000 రూపాయలు చొప్పున ఆరు నెలల కాలానికి అందిస్తారని తెలిపారు. ఇటువంటి అన్ని సదుపాయాలను ఉపయోగించుకొని టీబీ వ్యాధిని నిర్మూలించడంలో ప్రజలంతా తమ వంతు పాత్ర పోషించాలని కోరారు సత్యప్రకాశ్, కరుణాకర్ , జాతీయ టిబి నివారణ విభాగం సిబ్బంది సతీష్ కుమార్, కో ఆర్డినేటర్ దూడం నగేష్ , ఏఎన్ ఎంలు ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పొంగులేటికి సుధాకర్ రెడ్డికి ఫోన్ ద్వారా
# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అమిత్ షా

**-కిష్టారం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీలో వైద్య శిబిరం**



సత్తుపల్లి/మార్చి21(జర్నలిస్ట్ వార్త): కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, తమిళనాడు, కర్ణాటక భాజపా ఇంచార్జి, జాతీయ నాయకుడు శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా

ఖమ్మం జిల్లాలో వైద్య శిబిరాలు, సేవా కార్యక్రమాలు..పొంగులేటి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమ్మడి ఖమ్మం జిల్లా, హైదరాబాద్‌లో పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఖమ్మం శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డా. గోంగూర వెంకటేశ్వరరావు సహకారంతో, డా. అభిలాష్ రెడ్డి నేతృత్వంలోని వైద్య బృందం సత్తుపల్లి మండలం కిస్టారం గ్రామంలోని అంబేద్కర్ నగర్, బీసీ కాలనీలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించింది. వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు హాజరవగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు ఆధ్వర్యంలో, సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు సమన్వయంతో విజయవంతంగా జరిగింది.

ఈ సందర్భంగా నెల్లూరు కోటేశ్వరరావు గారు మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్ రెడ్డి మన ప్రాంత వాసి అని సైలోబంకర్ కాలుష్యం వల్ల కిష్టారం కాలనీవాసుల ఆరోగ్యాలు దెబ్బతినడం గమనించి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయించారు అని అన్నారు. అదేవిధంగా ఖమ్మం శ్రీ రక్షా హాస్పిటల్ అధినేత గోంగూర వెంకటేశ్వరరావు, డాక్టర్ అవినాష్ రెడ్డి ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించడమే కాకుండా అవసరమైన వారికి ఖమ్మం తమ హాస్పిటల్ లో చాలా తక్కువ ఖర్చుతో వైద్యాన్ని ఈ కాలనీవాసులకు అందిస్తారన్నారు. కనుక కిష్టారం గ్రామస్తులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు అంతేకాక డాక్టర్ సుధాకర్ రెడ్డి ఈ సైలో బంకర్ విషయాన్ని బిజెపి పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని త్వరలోనే వారి సమస్యకు పరిష్కారం లభిస్తుంది అన్నారు. కార్యక్రమంలో నెల్లూరి కోటేశ్వరరావు, కూసంపూడి రవీంద్ర, శ్యాం రాథోడ్, సుదర్శన్ మిశ్రా, రాఘవరావు, పాలకొల్లు శ్రీనివాస్, బానోత్ విజయ్, పర్సా రాంబాబు, గొర్ల ప్రభాకర్ రెడ్డి, మంద శివ, నాగస్వామి, ఆపతి రామారావు, రహ్మతుల్ల, బాలకృష్ణ రెడ్డి, దొడ్డపనేని కృష్ణయ్య, నానిబాబు, చంద్రమోహన్ రెడ్డి, నరేష్, కిష్టారం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నక్కల తూము కాలువ నీరెక్కడ

-ధర్మసాగర్ ప్రాంత రైతులకు సాగునీ అందక ఎండుతున్న పంట పొలాలు
ఎమ్మెల్యే కడియం శ్రీహరి నక్కల తూము కాల్వలకు నిధులు కేటాయించాలి.

**సాగునీరు అందించడంలో పాలకుల విఫలం**





ధర్మసాగర్/మార్చి21 (జర్నలిస్ట్ వార్త): హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఉన్న ధర్మసాగర్ రిజర్వాయర్ జనగామ , వర్ధన్నపేట ,కరీంనగర్ ప్రాంత రైతులకు దేవాదాల ఎత్తిపోతల పథకం ద్వారా ధర్మసాగర్ రిజర్వాయర్ లో నీటిని నింపి పైప్రాంతాలకు సాగునీరు ప్రభుత్వం అందిస్తుంది. కానీ ధర్మసాగర్ రిజర్వాయర్ కింద ఉన్న ధర్మసాగర్ ప్రాంత రైతులకు, దేవునూరు, ఉనికిచెర్ల, మడిపల్లి, సోమదేవరపల్లి అనంతసాగర్ గ్రామాల రైతులకు సాగునీరు అందించడం కోసం గతంలో నక్కలతో నిర్మించారు. నిర్మాణం పూర్తి దాదాపు 12 సంవత్సరాలు అవుతుంది. నక్కల తూము కాలువ నీళ్ల విడుదల చేస్తే సుమ 2000 ఎకరాల దాకా రైతులకు సాగునీరు అందించవచ్చు కానీ అప్పటినుండి ఇప్పటివరకు గత పాలకులు పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు ఉన్న స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ధర్మసాగర్ మరియు తదితర ప్రాంతాల రైతులకు నక్కల తూము ద్వారా కాలువలు ఏర్పాటు చేసి రైతులకు సాగునీరు అందే దిశగా కృషి చేయకపోవటం ఏమిటని మేము ఏ పాపం చేశామని రైతులు వాపోతున్నారు. చెరువులో నీరు ఉండి చెరువు కింద ఉన్న పంట పొలాలు ఎండిపోవటం ప్రభుత్వ నిర్లక్ష్యమని రైతులు ఆరోపిస్తున్నారు.

### నీరు లేక ఎండుతున్న వరి పొలాలు మూగజీవాల్ని మేపుతున్న రైతులు



ధర్మసాగర్: తలాపున రిజర్వాయర్ ఉంది. కానీ చుట్టు పక్కల సాగవుతున్న పంటలకు మాత్రం నీరందట్లేదు. ఎండల తీవ్రత కారణంగా భూగర్భ జలాలు తగ్గి వ్యవ సాయ బావుల్లో నీరు అడుగంటింది. దీంతో ధర్మసాగర్‌మండల కేంద్రంతో పాటు, మండలంలో వరి పొలాలు ఎండుతున్నాయి. దిక్కు తోచని స్థితిలో రైతులు పంట పొలాల్లో పశువుల్ని మేపుతున్నారు. యాసంగిలో రైతు లు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశారు. చేతికందే సమయంలో నీరందకపోవడంతో పంటలను పశువులకు వదిలేశారు.

### నీరు విడుదల చేయాలి.


రైతు జైపాల్ రెడ్డి

రైతు తోకల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ, బోడబంద శివారులో 8 ఎకరాల్లో 5 లక్షలు పెట్టు బడి పెట్టి వరి సాగు చేశాను. సరిపడా సాగు నీరందక పంట ఎండుతుంది. దీంతో అందులో మూడెకరాల వరిలో మూగజీవాల్ని మేపుతున్నా, బోడ బంద శివారు నుండి రిజర్వాయర్ వరకు వేసిన దేవాదుల పైప్ లైన్ ఎయిర్ వా ల్వ్ ద్వారా నీటిని విడుదల చేసినా పంటలు ఎండిపోకుండా ఉంటాయి. అధికారులు స్పందించి తాత్కాలికంగా ఎయిర్ వాల్ నుంచి నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని కోరారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

- ఐనవోలు పీ.హెచ్.సీని తనిఖీ చేసిన కలెక్టర్ పి. ప్రావిణ్య
- అందుబాటులో లేని వారిపై ఆరా తీసిన కలెక్టర్
- అవసరానికి హనుమకొండకు వెళ్లారని సిబ్బంది కవరేజ్
- నిజానికి వారంతా హన్మకొండలోనే ఉంటారు
- హనుమకొండకు వెళ్ళడానికి వారేమైన స్థానికంగా నివాసం ఉంటున్నారా?
- ఒక అధికారినే నమ్మించే ప్రయత్నం చేస్తున్నారంటే ఇక చూడండి..!








హనుమకొండ/మార్చి21(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్ పేషంట్ వార్డును సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ మాట్లాడారు. మెడికల్ ఆఫీసర్ కార్యాలయాన్ని సందర్శించి ఆరోగ్య కేంద్రంలోని వైద్యులు సిబ్బంది హాజరు పట్టిక, స్టాక్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్యులు, సిబ్బంది వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న కొందరు సమావేశానికి హనుమకొండకు వెళ్ళగా కలెక్టర్ ఆరా తీశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎన్ని ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ రావును అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను సబ్ సెంటర్ల ద్వారా పంపిణీ చేయాలన్నారు. ఆరోగ్య సేవల కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు వైద్యులు సిబ్బంది అందుబాటులో ఉండి సేవలను అందించాలన్నారు. వారి వెంట తహశీల్దార్ విక్రమ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### చెప్పేదంతా అబద్ధమే: అందుబాటులో ఎవరూ ఉండరు

ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించడానికి వచ్చిన కలెక్టర్ తనిఖీ చేస్తున్న క్రమంలో అందుబాటులో లేని వారిపై ఆరా తీయగా కొందరు హనుమకొండకు వెళ్లినట్లు అక్కడున్న సిబ్బంది చెప్పారు. అసలు నిజం అదికాదు వారంతా నివాసముండేది హనుమకొండ లోనే ఏదో అవసరానికి హనుమకొండకు పోయినట్లు ఐఏఎస్ అధికారిని నమ్మించే ప్రయత్నం చేశారంటే మాటలా? అంటూ ముక్కున వేలేసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఆ మండలంలో 2 ఉన్నాయి. అందులో ఒకటి ఐనవోలు అయితే మరొకటి కొండపర్తి గ్రామ శివారులో ఉంటుంది. ఎవరో ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు మాత్రమే హాస్పిటల్లో కనిపిస్తారు. మిగతా వారి జాడెక్కడ అని ఎవరైనా ప్రశ్నిస్తే ఇప్పుడే బయటకు వెళ్లారు. గ్రామాల్లో ఇన్స్పెక్షన్ చేయడానికి లేదా జిల్లా కార్యాలయంలో సమావేశం ఉందని వెళ్లారు. ఇలా చెబుతారని స్థానికులు అంటున్నారు. వారు చెప్పిన విషయంపై నిజమా? కాదా అంటూ ఎవరూ ఆరా తీయాలి? నిజానికి చెప్పాలంటే అందులో ఉన్నవారు, అందుబాటులో లేనివారు షిఫ్టింగ్ పద్ధతిలో ఒకరు వచ్చినప్పుడు మరొకరు



రాకుండా తీర్మానం చేసుకుంటారు. అలా విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు అనేకం ఉన్నారని, అందువల్లే ప్రభుత్వ హాస్పిటల్స్ వదిలిపెట్టి పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ ఆశ్రయిస్తూ ఆర్థికంగా అనేకమంది ప్రజలు నష్టపోతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరూ పనిచేస్తున్న సంస్థలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. అందుబాటులో లేని వారిపై చర్యలు చెపడితే అప్పుడు వారి పద్ధతులు మారతాయి. అప్పటి నుంచి ప్రజలకు మేలు జరుగుతుందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## క్రైస్తవులందరూ ఐక్యత కలిగి ఉండాలి



**తల్లాడ/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** క్రైస్తవులందరూ ఐక్యత కలిగి ఉండాలని బ్రదర్ ఇజ్రాయిల్ అన్నారు. శుక్రవారం తల్లాడ,మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో వికలాంగులకువృద్ధులకు.బ్రదర్ ఇజ్రాయిల్ 20 దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవులందరూ ఐక్యత కలిగి ఉండాలని మంచి మార్గంలో నడవాలని, దేవుని యందు భయభక్తులు కలిగి ఉండాలనిసూచించారు. పాస్టర్ లందరూ వారి యొక్క దేవాలయములో మంచి సందేశాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు వితంతువులకు అనేక మందికి దుప్పట్లో పంపిణీ చేస్తున్న పాస్టర్ ఇశ్రాయేలు కి వికలాంగులు వితంతువులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

## పది పరీక్షలకు ముగ్గురు గైర్హాజర్



**సత్తుపల్లి/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** మొదటిరోజు పది పరీక్షలకు ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారు, తెలుగు పరీక్ష రాసేందుకు సత్తుపల్లిలో మొత్తం ఆరు కేంద్రాలను ఏర్పాటు చేయగా 1035 కి ముగ్గురు విద్యార్థులు హాజరు కాలేదని ఎంఈఓ నక్క రాజేశ్వరరావు తెలిపారు, ప్రశాంతమైన వాతావరణంలో 10 పరీక్షలు కొనసాగేందుకు సహకరించిన ఇన్విజిలేటర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సత్తుపల్లిలో ఘనంగా అటవీ దినోత్సవం వేడుకలు




**సత్తుపల్లి/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి లోని అటవీ శాఖ కార్యాలయం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ అటవీ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రేంజ్ కార్యాలయం నుంచి నీలాద్రి అర్బన్ పార్క్ వరకు ఎఫ్ ఆర్ ఓ స్నేహలత, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం అర్బన్ పార్కులో మొక్కలు నాటారు. అదేవిధంగా అడవుల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు సంరక్షణ చేసినట్లయితే వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుందని వాతావరణ సమతుల్యం ఏర్పడుతుందని వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు, ఎఫ్ బిఓ లు సిబ్బంది పాల్గొన్నారు.



## మొదటిరోజు పది పరీక్షలు ప్రశాంతం

**సత్తుపల్లి/మార్చి21(జర్నలిస్ట్ వార్త):** పదో తరగతి వార్షిక పరీక్షలు రాయడం పట్టరాని సంతోషాన్ని ఇచ్చిందని సత్తుపల్లిలో విద్యార్థులు తమ ఆనందాన్ని శుక్రవారం పంచుకున్నారు. ఫస్ట్ డే తెలుగు పేపర్ ఈజీగా వచ్చిందని అందరం బాగా రాశామని పలు విద్యార్థులు చెప్పారు. తాము మొదట భయపడ్డామని ఆ తర్వాత ఇన్విజిలేటర్లు ధైర్యం చెప్పారని టెన్షన్ పడకుండా ప్రశాంతంగా ఉండమని చెప్పారని అందువల్ల తాము ప్రశాంత వాతావరణంలో మొదటిరోజు పరీక్ష చాలా బాగా రాశామని విద్యార్థులు ఆనందంగా చెబుతున్నారు. ఇదే విధంగా మిగతా అన్ని పరీక్షలు మంచిగా రాసి ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకుంటామని ఆత్మవిశ్వాసంతో ధీమాగా చెప్పారు.

# ఋణ మార్పిడిపై అవగాహన

- హనుమకొండ న్యాయ సేవాసదనంలో సదస్సు

హనుమకొండ/మార్చి21(జర్నలిస్ట్ వార్త): వరంగల్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ వారి ఆద్వర్యంలో శుక్రవారం ఋణ మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. హనుమకొండ న్యాయ సేవాసదనంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా వరంగల్, హనుమకొండ జిల్లాల కార్యదర్శులు ఎం.సాయి కుమార్, క్షమాదేశ్ పాండే, హనుమకొండ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బ్యాంకు అధికారులు, వేర్వేరు రైతు సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ వ్యక్తులు, సంస్థల నుంచి తీసుకున్న రుణభారం తగ్గాలంటే, బ్యాంకుల




నుంచి తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని లబ్ధి పొందాలని సూచించారు. రైతులు తమ ప్రైవేట్ అప్పుల గురించి బ్యాంకులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. తద్వారా వారి ఆర్థిక పరిస్థితిని అంచనా వేసి తక్కువ వడ్డీకి వ్యవసాయ రుణాలు ఇస్తారని చెప్పారు. దీంతో పాత ప్రైవేట్ అప్పులను పూర్తిగా తీర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పును తక్కువ వడ్డీతో సులభ



వాయిదాల్లో చెల్లించాలని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి క్షమాదేశ్ పాండే మాట్లాడుతూ రైతులకు మేలు చేయడానికే బ్యాంకులు ప్రవేశపెట్టిన డెబ్ట్ స్వాపింగ్ స్కీంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు, రైతు సంఘాల నాయకుల సందేహాలకు, వ్యవసాయ శాఖ, బ్యాంక్ అధికారులు తగిన సూచనలు అందించారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
శనివారం 22 మార్చి 2025

# ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ

## - జరిగిన ఘటనలో ఇద్దరికి గాయాలు

## - చికిత్సా నిమ్మిత్తం క్షతగాత్రులను హాస్పిటల్ తరలింపు



వర్ధన్నపేట/మార్చి21(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం ఆగి ఉన్న లారీని మరోలారి ఢీకొన్న ఘటన చోటు చేసుకుంది. వర్ధన్నపేట ఎస్సై చందర్ తెలిపిన వివరాల ప్రకారం తెల్లవారు జామున సుమారు 3 గంటల సమయానికి వరంగల్ నుండి ఖమ్మం వైపు వెళ్తున్న యాష్ లారీ ఆగి ఉన్న బొగ్గు లారిని ఢీకొట్టిందన్నారు. జరిగిన ఘటనలో లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు, మరొకరికి స్వల్ప గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించినట్లు తెలిపారు. క్షతగాత్రులకు ఎలాంటి ప్రాణ భయం లేదని వివరించారు. లారీ డ్రైవర్ ఫిర్యాదు మేరకు నిర్లక్ష్యంగా వాహనం నడిపి, ఎదురుగా వున్న లారీని ఢీ కొట్టిన లారీపై కేసు నమోదు చేసినట్లు స్పష్టం చేశారు.

# ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

## - సమీక్షించిన రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్





వరంగల్/మార్చి21(జర్నలిస్ట్ వార్త): ఎల్.ఆర్.ఎస్ ఆమోదించిన దరఖాస్తులకు సంబంధించిన లబ్ధిదారుల నుంచి ఫీజు వసూలు పై ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర పురపాలక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.దాన కిషోర్ ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని జిడబ్ల్యూ ఎంసీ, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో ఎల్ఆర్ఎస్ 2020 స్కీం కింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు 41వేల 443 దరఖాస్తులు రాగా అందులో 18943 మంజూరు చేసి, 1081 దరఖాస్తులకు ఫీజు సేకరించి 1081 క్రమబద్ధీకరణ ప్రోస్టింగ్స్ జారీ చేయడం జరిగిందని అన్నారు. 100 శాతం ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ప్రోసిడింగ్స్ జారీకి చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ చెల్లింపులు, మార్చి 31 లోపు కడితే వచ్చే 25 శాతం రాయితీపై ప్రజలకు వివరించేలా వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నట్లు తెలిపారు. మార్చి 31వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందేలా మున్సిపల్ కమిషనర్లు, పట్టణ ప్రణాళిక సిబ్బందితో ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూపులు తయారు చేసి, ప్రతి దరఖాస్తుదారులను ఫాలో అప్ చేస్తూ, నిర్ణీత గడువులోగా ఫీజు చెల్లించేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని కలెక్టర్ వివరించారు. ఈ విసిలో ఆదనవు కలెక్టరేట్ సంధ్యారాణి, మునిసిపల్, పట్టణ ప్రణాళిక సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

## చారిత్రక నిర్ణయమని మందకృష్ణ అభినందన



**అమరావతి,మార్చి21(జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ వర్గీకరణపై ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేయడం చారిత్రక విజయమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఏకగ్రీవ తీర్మానంలో చంద్రబాబుదే కీలక పాత్ర అన్నారు. 1997–98లో తొలిసారి తీర్మానం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఈ విజయం 30 ఏళ్ల పోరాటంలో అమరులైన వారికి అంకితం చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మా ఉద్యమంలో న్యాయం ఉందనేందుకు ఏకగ్రీవ తీర్మానాలే నిదర్శనం. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా చంద్రబాబు న్యాయం వైపే నిలబడ్డారు. ఇచ్చిన మాట కోసం ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 1996లో మహాసభకు వచ్చి ఎస్సీ వర్గీకరణకు తొలిసారి హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ కోసం చంద్రబాబు చిత్తశుద్ధితో కృషిచేశారు. చంద్రబాబు తల్లి ఆశీస్సులు తీసుకొని 1997లో పాదయాత్ర ప్రారంభించా. మోదీ, అమిత్ షా, వెంకయ్య, కిషన్ రెడ్డి.. మాకు అండగా నిలిచారు. మాదిగల ఉద్యమాన్ని గుర్తుచేస్తూ పవన్ కల్యాణ్ కూడా మద్దతు ఇచ్చారు. జగన్ అధికారంలో ఉంటే గనక ఎస్సీ వర్గీకరణను ఇక చూసేవాళ్లం కాదు. కనీసం వినతిపత్రం ఇచ్చేందుకూ జగన్ మాకు అనుమతి ఇవ్వలేదు. ఎస్సీ వర్గీకరణపై తమ అభిప్రాయాన్ని వైకాపా ఇంకా చెప్పలేదు. చంద్రబాబు చతురత వల్లే తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఎస్సీ వర్గీకరణ విషయంలో చంద్రబాబు సామాజిక న్యాయం చేశారని కొనియాడారు.

# త్వరలో స్వదేశానికి మరికొంతమంది అక్రమ వలసదారులు

**న్యూఢిల్లీ, మార్చి21(జర్నలిస్ట్ వార్త):**
తాను గెలిస్తే అక్రమ వలసదారులను దేశం నుంచి సాగనంపుతానంటూ చేసిన శపథాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నెరవేర్చుకుంటున్నారు. అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వలసదారులపై కొరడా ఝళిపిస్తున్నారు. ఇప్పటికే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న పలు దేశాలకు చెందిన వారిని ప్రత్యేక విమానాల్లో స్వదేశాలకు పంపిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వందలాది మంది భారతీయులను కూడా స్వదేశానికి తరలించారు. యూఎస్‌లో అక్రమంగా నివసిస్తున్న 300 మందికిపైగా భారతీయుల్ని ట్రంప్ సర్కార్ ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తరలించింది. తాజాగా మరో 295 మంది భారతీయుల్ని వెనక్కి పంపనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. ఈ మేరకు అక్రమ వలసల అంశంపై పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు కేంద్ర విదేశాంగ శాఖ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చింది. 'జనవరి 2025 నుంచి ఇప్పటి వరకూ మొత్తం 388 మంది భారతీయుల్ని అమెరికా వెనక్కి పంపింది' అని రాజ్యసభలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు.

# శాస్త్ర సాంకేతిక అంశాలలో విద్యార్థులు రాణించేలా తీర్చిదిద్దాలి

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ/మార్చి21(జర్నలిస్ట్ వార్త): ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక అంశాలలో రాణించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాలపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్ట్రెంథనింగ్ ఎఫ్ఎల్ఎన్ త్రు ఏఐ టూల్స్ వినియోగంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) సంబంధించిన అంశాలపై విద్యార్థులు కంప్యూటర్ ఆపరేట్ చేస్తుండగా కలెక్టర్ ప్రత్యక్షంగా వీక్షించారు. వాటి వివరాలేంటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్, గణిత అంశాలకు సంబంధించిన విషయ పరిజ్ఞానం పెంపొందించేలా ఉపాధ్యాయులు తెలియజేయాలన్నారు. పాఠశాలలో అదనపు అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేసి అందజేయాలన్నారు. అదేవిధంగా ఉన్నత పాఠశాలకు సంబంధించిన వివిధ తరగతి గదులు, కిచెన్ షెడ్ కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల కొనుగోలు చేసిన క్రీడా సామాగ్రిని పరిశీలించి, వాటి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వచ్చిన పలువురు స్థానికులు సాగు, తాగునీరుతో పాటు వీధి దీపాలు, దివ్యాంగుల పింఛన్, తదితర సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అక్కడే ఉన్న ఎంపీడీఓ వెంకటేశ్వర్లు స్థానిక సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.



### అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కక్కిరాలపల్లి లోని గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సందర్శించారు. అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన వివరాలను స్థానిక అంగన్వాడీ టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. అద్దె భవనంలో నిర్వహిస్తున్న ఈ అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ పాఠశాలలోనికి, ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనంలోకి మార్చాలని అన్నారు. వారి వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహశీల్దార్ విక్రమ్ కుమార్, ఆర్ఐ మల్లయ్య, ఇతరాత్ర అధికారులతో పాటు స్థానికులు ఉన్నారు.

# బాలికా సంరక్షణకు మరిన్ని కార్యక్రమాలు

## - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ: సమాజంలో మార్పు కోసం బాలిక సంరక్షణకు బైక్ ర్యాలీ నిర్వహించామని, బాలికా సంరక్షణకు మరిన్ని కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ వద్ద సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ర్యాలీ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం నుండి మహిళా పోలీసులు, మహిళా ఉద్యోగులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా అంబేద్కర్ జంక్షన్, నక్కలగుట్ట, కాళోజీ జంక్షన్, అదాలత్ మీదుగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి చేరుకుంది. జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న ఈ ర్యాలీని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ బాలికా సంరక్షణ కోసం నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, మహిళా పోలీసులకు అభినందనలు తెలియజేశారు. బాలికా సంరక్షణ పై అవగాహన కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలిక సంరక్షణకు సంబంధించి మరిన్ని సృజనాత్మక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలిక సంరక్షణ కార్యక్రమాలను సమాజంలో మరింత ముందుకు తీసుకువెళ్లాలన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో పథకం ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా మహిళా పోలీసులు మహిళా ఉద్యోగులతో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమాజంలో మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. బాలికా సంరక్షణకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, డెమో అశోక్ రెడ్డి, మహిళా పోలీస్ షీ టీమ్, భరోసా ఇన్స్పెక్టర్లు సుజాత, సువర్ణ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న, సిడీపీఓ ఎం. విశ్వజ, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, మెప్మా అధికారి రాజేష్ గౌడ్, జిల్లా మిషన్ శక్తి కో ఆర్డినేటర్ కళ్యాణి, బాలల పరిరక్షణ అధికారి సౌరం ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారత విభాగం, ఐసిపిఎస్, చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాలు, అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొదటిరోజు పదవ తరగతి పరీక్షల ప్రశాంతం

## - పరీక్షల కేంద్రాల్లో ఆకస్మికంగా తనిఖీ - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






వరంగల్/మార్చి21(జర్నలిస్ట్ వార్త): వరంగల్ జిల్లాలో మొదటిరోజు 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనాయి. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆకస్మికంగా జిల్లాలోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ప్లాటినం జూబ్లీ పాఠశాల, గీసుగొండ మండలంలోని జెడ్పిహెచ్ ఎస్, ధర్మారం జిల్లా పరిషత్తు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాల సరళిని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు ఉంచాలన్నారు. ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించ వద్దని అన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన తర్వాతే అనుమతించాలని తెలిపారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణాలో పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. మొదటి రోజు నిర్వహించిన పదవ తరగతి పరీక్షకు 9,238 మంది విద్యార్థులకు గాను 9,223 మంది. 99.8 శాతంతో హాజరు, 15 మంది గైరుహాజరు అయ్యారని జిల్లా విద్య శాఖ అధికారి పేర్కొన్నారు.కలెక్టర్ వెంట జిల్లా పరీక్షల సహాయ కమిషనర్ అరుణ,చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు ఉన్నారు.

# సమాజంలో జర్నలిస్టుల బాధ్యతలు కీలకమైనవి

- ఆరోగ్య వ్యవహారాల్లో రాజీ పడవద్దు
- సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే సర్వీస్ బాగుంటుంది
- జర్నలిస్టులు ప్రాణాపాయ పరిస్థితులు కోరి తెచ్చుకోవద్దు
- వడదెబ్బతో హాస్పిటల్ ఆశ్రయించిన రిపోర్టర్ జాంగిర్
- పరామర్శించిన ఎంజెఎఫ్ జాతీయ ఇంచార్జ్ లక్ష్మణ్



**హైదరాబాద్/మార్చి21(జర్నలిస్ట్ వార్త):**
మాదిగ జర్నలిస్ట్ ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా అధ్యక్షులు సాక్షి రిపోర్టర్ జాంగిర్ శుక్రవారం వడదెబ్బకు గురైయ్యారు. విపరీతమైన జ్వరంతో రాంనగర్ సౌమ్య హాస్పిటల్లో వారు చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ ఇన్చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ హాస్పిటల్ వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితుల పట్ల వైద్యులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జర్నలిస్టుల బాధ్యతలు కీలకమైనవి అన్నారు. సమాజానికి ఖచ్చితమైన సమాచారం, సరైన సమయంలో అందించాలని జర్నలిస్టులు తమ ఉరుకుల పరుగుల జీవితాలు అనుభవిస్తున్నారు. ఈ సందర్భంలో తమ ఆరోగ్య పరిస్థితి పట్ల ఎలాంటి పట్టింపు లేకుండా వ్యవహరిస్తూ ఉంటారని అన్నారు. పోటీ ప్రపంచంలో మీడియా వ్యవస్థ అధిక స్థాయిలో విస్తరించింది. ఈ క్రమంలో ప్రతీ రిపోర్టర్ వారి వృత్తిని ఛాలెంజ్ గా తీసుకొని పోటీ ప్రపంచంలో జీవిస్తున్నారని అన్నారు. న్యూస్ కవరేజ్ కోసం ప్రయత్నిస్తూ, మిగతా రిపోర్టర్లకు ముందు ఇన్ఫర్మేషన్ పాస్ చేయాలి, సమాజంలో తమ బాధ్యతలకు ఓ గుర్తింపు రావాలని ఆత్రుతగా వ్యవహరిస్తూ ఉంటారు. ఈ క్రమంలో తమ ఆరోగ్య పరిస్థితులే కాదు, కనీసం తిన్నమా? లేదా? అన్న ధ్యాస లేకుండా సామాజిక బాధ్యతను నిర్వర్తిస్తూ ఉంటారని మాట్లాడారు. అందుకు నిదర్శనంగా చాలామంది రిపోర్టర్లకు సరైన సమయానికి భోజనం చేసే వీలు లేక కొంతమందికి అల్సర్, మరి కొంతమందికి బిపి, మరి కొంతమందికి షుగర్, మరి కొంతమందికి అన్ని కలిపి మాత్రలు మింగుతున్నారు. పైకి మాత్రమే సంపూర్ణ ఆరోగ్యంగా ఉండి తమ బాధ్యతల నిర్వర్తిస్తున్నట్లు రిపోర్టర్లు కనిపిస్తారు తప్ప, వారి పరిస్థితుల పట్ల వారికి ఏమాత్రం పట్టింపు ఉండదని సానుభూతి వ్యక్తపరిచారు. సమాజానికి విలువైన సమాచారం అందించాలని సామాజిక బాధ్యత నిర్వర్తించేటప్పుడు తమ ఆరోగ్యం పట్ల కాస్త ఆలోచన కలిగి ఉండాలని సలహా ఇచ్చారు. ఏది ఏమైనా ఆరోగ్య పరిస్థితుల్లో ఏ ఒక్కరు రాజీ పడే ప్రసక్తి ఉండవద్దన్నారు. కాస్త ఏమరపాటుగా ఉన్నామా? ఇక అంతే సంగతులని చెప్పారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నప్పుడే సర్వీస్ బాగుంటుందన్నారు. ఎదురుపడిన ప్రతీ సమస్యపై పరిష్కార మార్గాలను వెతికేదుకు బలమైన ఆలోచనలు కలిగి ఉంటారని పేర్కొన్నారు. జర్నలిస్టు సోదరులు కేవలం సమాజ ఉత్తేజం కోసమే పనిచేస్తున్నారన్న సంగతి జగమెరిగిన సత్యం అన్నారు. సమాచారం అందించే క్రమంలో వృత్తిరీత్యా అనారోగ్య పరిస్థితులను కాస్త అధిగమించే విధంగా వ్యవహరించడం మంచిదన్నారు. ఆరోగ్య సూత్రాలను పాటించకుండా, నిర్లక్ష్యంగా వ్యవహరించి, కోరి ప్రాణాపాయ పరిస్థితులు కొని తెచ్చుకోవద్దని సూచించారు. ప్రతి రిపోర్టర్ సంపూర్ణ ఆరోగ్యం కలిగి, ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. దాదాపు 30 సంవత్సరాల పైబడి మాదిగలంతా సుదీర్ఘ పోరాటంలో పాల్గొని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ సాధించుకున్నామని అన్నారు. ప్రతి ఒక్క దళిత కుటుంబంలో వారి వారి అర్హతలను బట్టి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ క్రమంలో దళిత విలేకరులు సాధించుకున్న విజయాలను కీర్తించే దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వారి వెంట ఎంజెఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర నాయకులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




# పాక్ జట్టులో కొత్త స్టార్
## 44 బంతుల్లోనే సుడిగాలి సెంచరీ

ఇటీవల కాలంలో పాకిస్థాన్ జట్టు క్రికెట్ జట్టు వరుస పరాజయాలతో కళ తప్పింది. స్టార్ ఆటగాళ్లెవరూ రాణించకపోవడంతో పాక్... విజయాలకు ఆమడదూరంలో ఉంటోంది. తాజాగా న్యూజిలాండ్ పర్యటనలోనూ వరుసగా రెండు టీ20 మ్యాచ్ ల్లో ఓటమిపాలైంది. మూడో మ్యాచ్ లో కూడా పాక్ కు ఓటమి తప్పదు అని అందరూ భావించినా... యువ ఆటగాడు హసన్ నవాజ్ మాత్రం చిచ్చరపిడుగులా ఆడి పాకిస్థాన్ ను గెలిపించాడు. ఆక్లాండ్ లోని ఈడెన్ పార్క్ మైదానం హసన్ దూకుడుకు వేదికగా నిలిచింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 19.5 ఓవర్లలో 204 పరుగులకు ఆలౌట్ అయింది. కివీస్ జట్టులో చాప్ మన్ 44 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్సులతో 94 పరుగులు చేశాడు.
అసలే భారీ లక్ష్యం... పాకిస్థాన్ గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది... మరో ఓటమి ఖాయం అని డిసైడయ్యారు. కానీ, 22 ఏళ్ల విధ్వంసక ఓపెనర్ హసన్ నవాజ్ న్యూజిలాండ్ బౌలర్లను ఊచకోత కోస్తూ సెంచరీతో మోత మోగించాడు. నవాజ్ మొత్తం 45 బంతుల్లో 10 ఫోర్లు, 7 సిక్సర్లతో 105 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దాంతో పాక్ జట్టు 205 పరుగుల లక్ష్యాన్ని కేవలం 1 వికెట్ నష్టపోయి 16 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ మహ్మద్ హరీస్ 20 బంతుల్లో 41 పరుగులు చేసి అవుటయ్యాడు. కెప్టెన్ సల్మాన్ ఆఘా 31 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సులతో అజేయంగా 51 పరుగులు చేశాడు. ఆఘా స్కోరులో 6 ఫోరుల్, 2 సిక్సులు ఉన్నాయి. హరీస్, ఆఘాలతో భారీ భాగస్వామ్యాలు నమోదు చేసిన హసన్ నవాజ్ ఇటీవలే అంతర్జాతీయ క్రికెట్ లో అడుగుపెట్టాడు.విదేశీ గడ్డపై మాత్రం భయం లేకుండా విరుచుకుపడడం పట్ల క్రికెట్ పండితులు... మరో షాహిద్ అఫ్రిది అంటూ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. గతంలో షాహిద్ అఫ్రిది ఫాస్టెస్ట్ సెంచరీతో వరల్డ్ రికార్డు సాధించి ఒక్కసారిగా స్టార్ డమ్ అందుకున్నాడు. ఇప్పుడు హసన్ కు కూడా అఫ్రిదిలానే మంచి భవిష్యత్తు ఉందని అంటున్నారు.

# క్వార్టర్స్‌లో గాయత్రి జోడీ

?



బాసెల్: గాయత్రి గోపీచంద్/ట్రీసా జాలీ జోడీ స్విస్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో క్వార్టర్‌ఫైనల్‌కు దూసుకెళ్లింది. మహిళల డబుల్స్‌లో గాయత్రి/ట్రీసా ద్వయం 21-12, 21-8తో సెలిన్/అమీలీ (జర్మనీ) జంటని చిత్తు చేసింది. అయితే శ్రీకాంత్ 15-21, 11-21తో లీ షీఫెంగ్ (చైనా) చేతిలో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అలాగే ప్రియాన్షు రజా వత్ 10-21, 11-21తో పొపోవ్ (ఫ్రాన్స్) చేతిలో ఓడాడు. మహిళల సింగిల్స్ రౌండ్-16లో అనుపమా ఉపాధ్యాయ 17-21, 19-21తో పీకే వర్దని (ఇండోనేసియా) చేతిలో, ఇషారాణి బారువా 19-21, 21-18, 18-21తో హాన్ (మలేసియా) చేతిలో పరాజయం చవిచూశారు.

# రోహిత్‌ను అవమానించిన పీఎస్ఎల్ టీమ్..
## ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేయొద్దంటూ ఫ్యాన్స్ ఫైర్!




పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)-2025 సీజన్ ఏప్రిల్ 11 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ కారణంగా ప్రతియేటా ఫిబ్రవరిలో జరగాల్సిన ఈ టోర్నీ ఏప్రిల్‌కి వెళ్లిపోయింది. దీంతో తొలిసారి ఇటు రేపటి నుంచి జరగనున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)తో కూడా పీఎస్ఎల్‌కు పోటీ ఎదురుకానుంది. ఇదిలాఉంటే... పీఎస్ఎల్ ఫ్రాంచైజీ ముల్తాన్ సుల్తాన్స్ చేసిన ఓ పని ఇప్పుడు భారత అభిమానుల ఆగ్రహానికి దారి తీసింది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ వాయిస్ ఓవర్‌ను ఉపయోగిస్తూ ముల్తాన్ సుల్తాన్ పీఎస్ఎల్ మస్కట్‌తో ఓ వీడియోను రూపొందించింది. లావుగా ఉన్న మస్కట్‌ను ఉపయోగించి హిట్‌మ్యాన్‌ను బాడీ షేమింగ్ చేసిందని క్రికెట్ ఫ్యాన్స్ ఫైరవుతున్నారు. ఈ వీడియోపై తమదైనశైలిలో స్పందిస్తున్నారు. “ఇది అత్యంత సిగ్గుమాలిన చర్య. వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలు గెలిపించిన కెప్టెన్‌పై బాడీ షేమింగ్ చేయడం భావ్యం కాదు. ముందు మీరు ఆటపరంగా మెరుగవ్వండి” అని ఒకరు... “ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం ఒక్క ఐసీసీ ట్రోఫీనైనా గెలవండి. ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్లే చేస్తే వచ్చేదేమీ లేదు. నాణ్యమైన క్రికెట్ ఆడితేనే టైటిళ్లు వస్తాయి” అని మరొకరు... “ఆ వీడియో నుంచి రోహిత్ వాయిస్‌ను తీసేయాలి. ఇంతకుముందు బ్రాడ్ హాగ్ విషయంలో రచ్చ చేసిన పాక్ పెద్దలు ఇప్పుడు మాట్లాడాలి” అని ఇంకొకరు కామెంట్ చేశారు. ఇటీవల టీమిండియా ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గిన అనంతరం రోహిత్ శర్మ మీడియా సమావేశంలో మాట్లాడాడు. ఆ ప్రెస్ మీట్ లో మాట్లాడిన మాటలనే ఇప్పుడు పీఎస్ఎల్ టీమ్ ముల్తాన్ సుల్తాన్స్ తన మస్కట్ కు వాయిస్ ఓవర్ గా వాడుకుంది.

# స్పోర్ట్స్ హబ్‌గా అమరావతి

**ఐపీఎల్ కు విశాఖ స్టేడియం సిద్ధం.. కేశినేని శివనాథ్.. విజయనగరం, మూలపాడులో క్రికెట్ అకాడమీలు..**
**అమరావతి స్టేడియానికి జైస్వాల్ అనుమతి.. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు కేశినేని శివనాథ్..**

క్రికెట్ మ్యాచ్‌లకు విశాఖపట్నం స్టేడియంలో సర్వాంగ సుందరంగా రూపుదిద్దామని ఏసీఏ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. రెండు నెలల కాలంలోనే ఆధునిక హంగులు అమర్చామని ఆయన తెలిపారు. రెండు మ్యాచుల తర్వాత ఎలివేషన్ పనులు పూర్తిచేస్తామని వివరించారు. శుక్రవారం ఆయన విజయవాడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్‌ల సహకారంతోనే ఏసీఏ అధ్యక్షుడిగా ఎన్నికయ్యానన్నారు. విశాఖ స్టేడియంలో మౌలిక వసతులు లేవని చెప్పడంతో జనవరి 20 నుంచి మార్చి ఒకటో తేదీనాటికి స్టేడియంలో ఆధునిక హంగులతో సౌకర్యాలను ఏర్పాటుచేశామని తెలిపారు. స్టేడియంలోని 34 గదులను అభివృద్ధి చేయడంతోపాటు, 320 టాయిలెట్లను కూడా ఆధునికీకరించామన్నారు. స్టేడియంలో డ్రెస్సింగ్ రూమ్ చూసి స్వయంగా వెంకటపతిరాజు మెచ్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రేక్షకులకు వినోదం పంచేలా స్టేడియం తీర్చిదిద్దామని, రెండు మ్యాచ్‌లు పూర్తయ్యాక ఎలివేషన్ పనులు పూర్తి చేస్తామని ఎంపీ చెప్పారు. అన్ని ఫ్లడ్ లైట్ల ఏర్పాటుతో పాటు రెండు నెలల కాలంలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన వారందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. అమరావతిని కూడా స్పోర్ట్స్ హబ్ గా అభివృద్ధి చేస్తామని కేశినేని చిన్ని తెలిపారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామన్నారు. ఏపీలో క్రికెట్ అభివృద్ధికి బీసీసీఐ కూడా సహకారం అందిస్తుందని చెప్పారు. అదేవిధంగా అమరావతిలో స్టేడియానికి జైస్వాల్ అనుమతి కూడా మంజూరు చేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి ఏడాది 30 గ్రౌండ్లను అభివృద్ధి చేయడమే ఏసీఏ లక్ష్యమని ఆయన ప్రకటించారు. త్వరలో విజయనగరం, మూలపాడుల్లో క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేయనున్నట్లు ఎంపీ చిన్ని వివరించారు. ఏసీఏ ఆధ్వర్యంలో ఏపీ నుంచి ఉత్తమ క్రికెటర్లను తయారుచేస్తామని ఆయన స్పష్టం చేశారు.



# ఓలా ఎలక్ట్రిక్‌కు మరో షాక్

న్యూఢిల్లీ: ఓలా ఎలక్ట్రిక్ ప్రకటించిన విక్రయ గణాంకాలు, వాస్తవ రిజిస్ట్రేషన్లలో భారీ వ్యత్యాసంతో పాటు కంపెనీపై పెరుగుతున్న ఫిర్యాదులపై దర్యాప్తు జరిపి, 15 రోజుల్లో నివేదిక సమర్పించాలని ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఏఆర్ఏఐ)ను కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ కోరినట్లు తెలిసింది. ఈ ఏడాది ఫిబ్రవరి నెలకు వాహన్ పోర్టల్‌లో కేవలం 8,652 ఓలా ఎలక్ట్రిక్ స్కూటర్ల రిజిస్ట్రేషన్లు నమోదు కాగా.. కంపెనీ మాత్రం ఆ నెలలో 25,000కు పైగా వాహనాలను విక్రయించినట్లు ప్రకటించింది. ఈ నెలలోనూ 20వ తేదీవరకు కంపెనీ రిజిస్ట్రేషన్లు 11,781 యూనిట్లుగా నమోదయ్యాయి. దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రకటించిన ఫేమ్ రెండో విడత పథకంతో పాటు పీఎం ఈ-డ్రైవ్ స్కీమ్ లబ్దిదారుల్లో ఓలా ఎలక్ట్రిక్ ఒకటి. భారీ పరిశ్రమల శాఖ పర్యవేక్షణ పరిధిలోని సర్టిఫికేషన్, టెస్టింగ్ ఏజెన్సీ అయిన ఏఆర్ఏఐనే ఓలా ఎలక్ట్రిక్‌కు ఈ పథకాలకు సంబంధించిన అర్హత పత్రం జారీ చేసింది. అందుకే కంపెనీపై దర్యాప్తు చేపట్టాలని కేంద్రం ఏఆర్ఏఐని నిర్దేశించినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వాహనాల్లో తయారీ లోపాలు, వాహన సర్వీసింగ్ సేవలు అందుబాటులో లేకపోవడంపై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తడంతో వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఏజెన్సీ సీసీపీఏ ఇప్పటికే ఓలా ఎలక్ట్రిక్‌పై దర్యాప్తునకు ఆదేశించింది.




# టెక్ నైపుణ్యాలకు అడ్డా భారత్

**ప్రపంచ సాఫ్ట్‌వేర్ నిపుణుల్లో 23 శాతం మనోళ్లే**
**నాస్కామ్ చీఫ్ రాజేశ్ నంబియార్**



న్యూఢిల్లీ: అత్యున్నత టెక్ నైపుణ్యాలకు భారత్ ప్రధాన కేంద్రం (హబ్)గా ఎదిగిందని ఐటీ కంపెనీలకు ప్రాతినిధ్యం వహించే నాస్కామ్ సంస్థ జాతీయ అధ్యక్షుడు రాజేశ్ నంబియార్ అన్నారు. ఈ కారణంగానే టెక్నాలజీ రంగంలో మన దేశం అనేక ప్రముఖ ప్రపంచ కంపెనీలకు ప్రాధాన్యతా బాగస్వామిగా ఎదిగిందన్నారు. నాస్కా మ్ నిర్వహిస్తున్న ‘గ్లోబల్ కన్‌ఫ్లూయెన్స్- 2025 సదస్సులో ఆయన ఈ విషయాలు తెలిపారు. ప్రస్తుత ప్రపంచ సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథ్స్ (స్టెమ్) నిపుణుల్లో 28 శాతం, సాఫ్ట్‌వేర్ నిపుణుల్లో 23 శాతం మన దేశంలోనే ఉన్న విషయాన్ని నంబియార్ గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేనంత బలంగా, టెక్నాలజీ ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను మార్చివేస్తోందన్నారు. సాంకేతిక మార్పుల ప్రభావం లేని పరిశ్రమగానీ, దేశంగానీ ప్రస్తుతం లేవన్నారు. ఈ మార్పులతో ఏర్పడే సవాళ్లు, అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అత్యున్నత నైపుణ్యాలు ఉన్న ఉద్యోగుల డిమాండ్ రోజురోజుకీ పెరుగుతోందని నంబియార్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో 25,400 కోట్ల డాలర్ల టర్నోవర్ నమోదు చేసిన భారత ఐటీ పరిశ్రమ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో దాదాపు 28,300 కోట్ల డాలర్ల (సుమారు రూ. 24.43 లక్షల కోట్లు) టర్నోవర్ నమోదు చేసే అవకాశం ఉందని నంబియార్ తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికల్లా ఇది 30,000 కోట్ల డాలర్లు మించిపోతుందన్నారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ కూడా మన దేశంలో శరవేగంతో అభివృద్ధి చెందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. 2030 నాటికి మనజీడీపీలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వాటా లక్ష కోట్ల డాలర్లు (ప్రస్తుత మారకం రేటు ప్రకారం సుమారు రూ. 86.36 లక్షల కోట్లు) మించిపోనుందని నాస్కామ్ చీఫ్ తెలిపారు. ప్రస్తుతం దాదాపు 58 లక్షల ఉద్యోగులున్న ఐటీ రంగంలో కొత్త ఉద్యోగాల కల్పన ముందు ముందూ కొనసాగుతుందన్నారు. దేశంలో పెరుగుతున్న స్టార్ట్‌పలు, జీసీసీలు ఇందుకు మరింత దోహదం చేస్తాయన్నారు. కృత్రిమ మేధ (ఏఐ), క్వాంటమ్ కంప్యూటింగ్‌లోనూ మన దేశానికి మంచి భవిష్యత్ ఉందన్నారు.

# జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్




హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో సెల్, జీన్ థెరపీ (సీజీటీ), వైరల్ వెక్టార్ తయారీ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ (బీబీఐఎల్) ప్రకటించింది. దీంతో సరసమైన ధరల్లో వ్యాక్సిన్ల అభివృద్ధి, తయారీ నుంచి రీజెనరేటివ్, పర్సనలైజ్డ్ థెరపీల విభాగంలోకి తమ నైపుణ్యాలను విస్తరించినట్టయిందని తెలిపింది. సుమారు రూ. 650 కోట్ల (7.5 కోట్ల డాలర్లు)తో ఈ ప్లాంట్‌ను నెలకొల్పినట్లు బీబీఐఎల్ వెల్లడించింది. జీన్, సెల్ థెరపీలకు శాస్త్రీయంగా ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి క్యాన్సర్ రోగులకు రక్షణ కల్పించేందుకు ఇది సహాయకారి అవుతుందని పేర్కొంది. 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ అత్యాధునిక సీజీటీ కేంద్రం బీబీఐఎల్ ప్రయాణంలో ఒక మైలురాయి అని భారత్ బయోటెక్ చైర్మన్ కృష్ణ ఎల్లా అన్నారు. భారత్ బయోటెక్ చీఫ్ డెవల్‌పమెంట్ ఆఫీసర్ రేచస్ ఎల్లా ఈ కేంద్రానికి నాయకత్వం వహిస్తారు.

# పవన్ కల్యాణ్ 'హరిహర వీరమల్లు' డబ్బింగ్ పనులు ప్రారంభం

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో క్రిష్/జ్యోతికృష్ణ డైరెక్షన్ లో రూపుదిద్దుకుంటున్న చిత్రం హరిహర వీరమల్లు... స్వోర్డ్ ఆఫ్ స్పిరిట్ అనేది ట్యాగ్ లైన్. మెగా సూర్య ప్రొడక్షన్ బ్యానర్ పై ఏఎం రత్నం సమర్పణలో వస్తున్న ఈ పీరియాడిక్ యాక్షన్ మూవీ మే 9న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. తాజాగా ఈ చిత్రం డబ్బింగ్ పనులు ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు మేకర్స్ అప్ డేట్ ఇచ్చారు. అసమాన హీరోయిజంను తెరపై చూసేందుకు కొన్నిరోజుల సమయం మాత్రమే ఉంది అంటూ పేర్కొన్నారు. ఈ చిత్రంలో పవన్ కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటించింది. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు.




# సైలెంట్ గా మొదలుపెట్టిన చైతన్య



అక్కినేని నాగచైతన్య తండేల్ సినిమాతో కెరీర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ లవ్ స్టోరీలో సాయి పల్లవి హీరోయిన్ గా నటించగా, గీతా ఆర్ట్స్ బ్యానర్ ఈ సినిమాను నిర్మించింది. గత కొన్ని సినిమాలుగా సక్సెస్ లేక ఇబ్బంది పడుతున్న చైతన్య తండేల్ సక్సెస్ తో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చాడు.ప్రస్తుతం తండేల్ సక్సెస్ ను ఎంజాయ్ చేస్తున్న నాగ చైతన్య తన తర్వాతి సినిమాను ఇప్పటికే విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండుతో ఫిక్స్ చేసుకున్న విషయం తెలిసిందే. చైతన్య కెరీర్లో 24వ సినిమాగా ఇది తెరకెక్కుతుంది. %చీజ%24 టైటిల్ తో రూపొందుతున్న ఈ సినిమా ను గతేడాది చైతూ బర్త్ డే సందర్భంగా కాన్సెప్ట్ పోస్టర్ ద్వారా అనౌన్స్ చేశారు. పోస్టర్ ను బట్టి సినిమా మైథలాజికల్ థ్రిల్లర్ అని అందరికీ అర్థమైంది.తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా షూటింగ్ సైలెంట్ గా మొదలైనట్టు తెలుస్తోంది. ఇటీవలే సినిమాను మొదలుపెట్టి నాలుగు రోజుల పాటూ షూటింగ్ కూడా చేశారట. త్వరలోనే మరో %చీజ%24కు సంబంధించిన మరో షెడ్యూల్ మొదలుకానున్నట్టు సమాచారం. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే.శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాను వీలైనంత త్వరగా పూర్తి చేసి ఈ ఏడాది చివరకు ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారట. ఈ మూవీకి వృషకర్మ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారని ఇన్ సైడ్ టాక్. దీంతో పాటూ మరికొన్ని టైటిల్స్ ను కూడా కార్తీక్ ఈ సినిమా కోసం అనుకుంటున్నాడట.విరూపాక్ష సినిమాకు మ్యూజిక్ అందించిన అజనీష్ లోక్‌నాథ్ ఈ సినిమాకు కూడా సంగీతం అందించనున్నాడు. భారీ బడ్జెట్ తో హై టెక్నికల్ వాల్యూస్ తో రూపొందనున్న ఈ సినిమాకు శ్యామ్ దత్ సినిమాటోగ్రఫీ అందించనుండగా, సినిమా షూటింగ్ అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో జరగనున్నట్టు తెలుస్తోంది.

# 'ఓదెల 2' నుంచి బిగ్ అప్డేట్

టాలీవుడ్‌లో తెరకెక్కుతున్న ప్రెస్టీజియస్ సీక్వెల్ చిత్రాల్లో 'ఓదెల 2' కూడా ఒకటి. దర్శకుడు సంపత్ నంది తన సొంత బ్యానర్‌పై ప్రొడ్యూస్ చేస్తున్న ఈ చిత్రాన్ని దర్శకుడు అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్నాడు. ఇక ఇప్పటికే షూటింగ్ ముగించుకున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.అయితే, ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ అప్డేట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీగా ఉన్నారు. ఈ అప్డేట్ ఏమిటనేది తెలియాల్సి ఉంది. అయితే, ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్‌ను మేకర్స్ వెల్లడించబోతున్నట్లు చిత్ర వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇక ఈ బిగ్ అప్డేట్‌ను మార్చి 22న ఉదయం 10.35 గంటలకు రివీల్ చేయబోతున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది.ఈ సినిమాలో తమన్నా నాగసాధువు పాత్రలో నటిస్తుండటంతో ఈ సినిమాపై అంచనాలు పీక్స్‌కు చేరుకున్నాయి. ఇక హెబ్బా పటేల్, వశిష్ట సింహా తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ లుక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు.






# సమంతకు ఉత్తమ నటి అవార్డు

సమంత... తెలుగులోనే కాదు, హిందీ, తమిళం వంటి ఇతర భాషల్లోనూ ప్రతిభావంతమైన నటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల కాలంలో ఆమె తెలుగులో నటించిన సినిమాలు ఏవీలేవు. అయినప్పటికీ వెబ్ సిరీస్ ల ద్వారా అభిమానులను అలరిస్తూనే ఉంది. అమ్మడి క్రేజ్ ఇప్పటికీ తగ్గలేదంటే అతిశయోక్తి కాదు. తాజాగా సమంతకు ఓటీటీలో ఉత్తమ నటి అవార్డు లభించింది. 'హనీ-బన్నీ' సిరీస్‌లో అద్భుతమైన నటన కనబరిచినందుకు ఒక ప్రముఖ మీడియా సంస్థ ఆమెను ఈ పురస్కారంతో సత్కరించింది. ఈ అవార్డును అందుకోవడం పట్ల సమంత తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ప్రతికూల పరిస్థితుల నడుమ 'హనీ-బన్నీ' సిరీస్‌ను పూర్తి చేయడమే తనకు ఒక అవార్డు అని సమంత పేర్కొంది. తనను నమ్మిన వారందరికీ ఈ అవార్డును అంకితం చేస్తున్నట్లు ఆమె తెలిపింది. రాజ్ అండ్ డీకే, వరుణ్ ధావన్‌ల వల్లే తాను 'సిటాడెల్ హనీ-బన్నీ'ని పూర్తి చేయగలిగానని సమంత చెప్పింది. సిరీస్‌ను పూర్తి చేయడానికి వారు ఎంతో ఓపికతో వ్యవహరించారని, తనను ఎంతో జాగ్రత్తగా చూసుకున్నారని ఆమె కృతజ్ఞతలు తెలిపింది.సిటాడెల్ హనీ బన్నీ షూట్ సమయంలో సమంత మయోసైటిస్ వ్యాధితో బాధపడిన సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంపాటు చికిత్స పొందిన సమంత ప్రస్తుతం కోలుకుని ఫిట్ గా తయారైంది.

# చరణ్, లోకేష్ కనగరాజ్ ప్రాజెక్ట్ పై క్రేజీ బజ్!

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా ఇపుడు బుచ్చిబాబు సానా అలాగే సుకుమార్ ల కలయికలో భారీ చిత్రాలు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే తన తోటి ఉన్న స్టార్స్ లా మరిన్ని సినిమాలు తన లైనప్ లో లేవు. అఫీషియల్ గా అయితే ఈ రెండే కనిపిస్తుండగా నెక్స్ట్ సినిమాలు ఏంటి ఎవరితో అనేవి ఇంకా ఖరారు కావాల్సి ఉంది. అయితే ఈ చిత్రాల్లో కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తో చేయనున్న సినిమా కూడా ఒకటని కొన్నాళ్ల నుంచి రూమర్స్ ఉన్నాయి.మరి ఈ క్రేజీ కాంబినేషన్ పై ఇపుడు కొత్త బజ్ వినిపిస్తుంది. దీనితో ఈ చిత్రంని కన్నడ నిర్మాణ సంస్థ కే వి ఎన్ ప్రొడక్షన్స్ వారు టేకప్ చేయనున్నట్టుగా టాక్. వీరు ఆల్రెడీ లోకేష్ తో కొన్ని సినిమాలు సైన్ చేసుకోగా అందులో ఒకటి గ్లోబల్ స్టార్ తో కూడా ఉంటుంది అని టాక్. మరి చూడాలి ఈ కలయిక ఎంతవరకు నిజం అవుతుంది అనేది. మరి ఒకవేళ నిజం అయితే మాత్రం మరో లెవెల్లో ఇది ఉండొచ్చు.






# రష్మికను అందుకోవడం కష్టమే

కిరిక్ పార్టీ సినిమాతో కెరీర్ ను మొదలుపెట్టిన రష్మిక అతి తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా ఎదిగింది. టాలీవుడ్ లోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన రష్మిక నేషనల్ క్రష్ గా మారి దేశమంతా తన గురించి మాట్లాడుకునేలా చేసింది. తన అందం, నటనతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటున్న రష్మిక అశేషమైన క్రేజ్ ను సొంతం చేసుకుంది.నేషనల్ వైడ్ లో ప్రస్తుతం రష్మికకు ఉన్న క్రేజ్ మరే హీరోయిన్ కు లేదు. అమ్మడు ఈ మధ్య పట్టిందల్లా బంగారమే అవుతుంది. తాను నటించిన ప్రతీ సినిమా ఎంతో క్రేజ్ తెచ్చుకోవడంతో పాటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్నాయి. అందుకే ఇప్పుడు రష్మిక అందరికీ లక్కీ హీరోయిన్ గా మారిపోయింది. ప్రస్తుతం రష్మిక ఇండియన్ సినిమా క్వీన్ గా ఓ వెలుగు వెలుగుతోంది.రష్మిక ఏ ముహూర్తాన పుష్ప సినిమా చేసిందో కానీ ఆ సినిమా తర్వాత నుంచి తన కెరీర్ గ్రాఫ్ అమాంతం పెరిగిపోయింది. పుష్ప నేషనల్ వైడ్ సక్సెస్ అయింది. ఆ తర్వాత బాలీవుడ్ లో చేసిన యానిమల్ మూవీ కూడా బాక్సాఫీస్ వద్ద వండర్స్ సృష్టించింది. ఇక పుష్ప2 గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. బ్యాక్ టు బ్యాక్ సక్సెస్ లతో దూసుకెళ్తున్న రష్మిక రీసెంట్ గా బాలీవుడ్ లో చేసిన ఛావా సినిమా కూడా భారీ బ్లాక్ బస్టర్ గా నిలిచిన విషయం తెలిసిందే.

# గౌతమ్ యాక్టింగ్‌కు మహేశ్ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ..




సూపర్ స్టార్ మహేశ్ బాబు తనయుడు గౌతమ్ ఇప్పటికే గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. తండ్రి బాటలోనే నటనపై ఆసక్తితో ఉన్న గౌతమ్ గత కొంతకాలంగా అమెరికాలో ఉంటూ.. న్యూయార్క్‌లోని ప్రముఖ యూనివర్సిటీలో యాక్టింగ్‌లో ట్రైనింగ్ తీసుకుంటున్నాడు. ఇందులో భాగంగా తనలోని నటన నైపుణ్యాన్ని బయటపెడుతూ ఇటీవల అతడు ఒక స్కిట్‌లో నటించాడు. తోటి విద్యార్థితో కలిసి గౌతమ్ చేసిన ఈ స్కిట్ తాలూకు వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియో ప్రారంభంలో చిరునవ్వుతో కూల్‌గా కనిపించిన అతడు... కొద్ది క్షణాల్లోనే ఆగ్రహావేశాలతో డైలాగ్ చెబుతూ కనిపించాడు. ఇక వీడియో చూసిన ఘట్టమనేని అభిమానులు గౌతమ్ నటనపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. భలే యాక్టింగ్ అంటూ ఆకాశానికెత్తేస్తున్నారు.